RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
# ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలాల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 169 పేజీలు: 08 గురువారం04 డిసెంబర్2025




# అదంతా అసత్య ప్రచారం

## పదేళ్ళూ నేనే సీఎం..

**ప్రజా గొంతుక డెస్క్** గాంధీ భవన్‌లో జరిగిన డిసిసి అధ్యక్షుల సమావేశంలో తాను హిందూ దేవుళ్ళపై చేసిన వ్యాఖ్యలను బిజెపి నేతలు వక్రీకరించారని సీఎం మండిపడ్డారు. తన వ్యాఖ్యలకు ముందు వెనుక కట్ చేసి అసత్య ప్రచారం చేశారని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బిజేపికి డిపాజిట్ కూడా దక్కక పోవడంతో అసహనంతో ఉన్న ఆ పార్టీ నాయకులు తన వ్యాఖ్యలను వక్రీకరించి సోషల్ మీడియాలో ట్రోల్ చేశారని సీఎం విమర్శించారు. హిందూ దేవుళ్ళపై తాను ఎటువంటి వివాదస్పద వ్యాఖ్యలు చేయలేదని ఖండించారు.హిందూ దేవుళ్ళు, హిందూ సమాజం వంటిదే కాంగ్రెస్ పార్టీ అని తాను చెప్పానని సీఎం వివరించారు. హిందూ దేవుళ్ళు మూడు కోట్ల మంది ఉన్నారని, అందులో పలు సారూప్యతలు కలిగిన దేవుళ్ళు ఉన్నట్టే, పార్టీలోనూ పలురకాల వ్యక్తులు ఉంటారని డిసిసి అధ్యక్షులనుద్దేశించి చెప్పానని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీలో అందరినీ కలుపుకుని పోవాలని, పార్టీ నేతగా ఎలా నడుచుకోవాలో చెప్పే ప్రయత్నంలో వివరించే క్రమంలో దేవుళ్ల గురించి ప్రస్తావించానే తప్ప కించపరుచలేదని సీఎం స్పష్టం చేసారు.



# ఒకే కాన్పులో నలుగురు జననం

**ప్రజా గొంతుక డెస్క్** ఇండోర్‌కు చెందిన 29 ఏండ్ల మహిళ బుధవారం ఒకే కాన్పులో ముగ్గురు ఆడపిల్లలు, ఒక మగ పిల్లాడికి జన్మనిచ్చింది.ఇలాంటి కాన్పు తమ దవాఖానలో ఇదే మొదటిసారి అని ఇండోర్ క్లాత్ మార్కెట్ దవాఖాన వైద్య అధికారి డాక్టర్ ఆదిత్య సోమానీ తెలిపారు. గర్భిణి, పుట్టబోయే పిల్లల ప్రాణాలు రిస్క్‌లో పడకూడదన్న ఆలోచనతో సిజేరియన్ ఆపరేషన్ నిర్వహించామని, ప్రసవం అనంతరం వారంతా ఆరోగ్యంగా ఉన్నారని చెప్పారు



# రేవంత్ క్షమాపణలు చెప్పాలి

**ప్రజా గొంతుక డెస్క్** కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ ఎంపీ కిషన్ రెడ్డి.. రేవంత్ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. హిందువులను, హిందూ దేవుళ్లను అమానించడమే తమ కార్యాచరణగా కాంగ్రెస్ పెట్టుకుందని కిషన్ రెడ్డి విమర్శించారు. రేవంత్ వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. ఆయన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీశాయన్నారు. తన వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి బేషరతుగా హిందూ సమాజానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు



# దివ్యాంగులపై చంద్రబాబు వరాల జల్లు

## ఆర్టీసీ బస్సుల్లో  ఉచిత ప్రయాణం

**ప్రజా గొంతుక డెస్క్** దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యాంగులకు సీఎం చంద్రబాబు ఏడు వరాలు ప్రకటించారు. స్థానిక సంస్థలు, కార్పొరేషన్లు, పబ్లిక్ సెక్టార్ ఎంటర్ ప్రైజెస్‌లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధిని నామినేట్ చేస్తామని తెలిపారు.ఆర్థిక సబ్సిడీ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అందించినట్టుగానే దివ్యాంగులకు మళ్లీ ప్రారంభిస్తామన్నారు.  ఆర్టీసీ బస్సుల్లో ఇకపై దివ్యాంగులకు ఫ్రీ ప్రయాణ సదుపాయం కల్పిస్తున్నట్టు ముఖ్యమంత్రి తెలిపారు.



# తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు ఆహ్వానం

**ప్రజా గొంతుక డెస్క్** ప్రధాని నరేంద్ర మోదీతో సీఎం రేవంత్ భేటీ అయ్యారు. ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు హాజరుకావాలని ఆహ్వానించారు.ఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఎంపీ ప్రియాంక గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. హైదరాబాద్లో నిర్వహిస్తున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్కు రావాలని ప్రత్యేకంగా ఆహ్వానించారు. భవిష్యత్తులో తెలంగాణ అభివృద్ధి, ఆదాయ వృద్ధి లక్ష్యంగా రూపొందించిన తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ గురించి వివరించి.. ఆహ్వాన పత్రికను అందించారు.



# 12 మంది మావోయిస్టుల మృతి

**ప్రజా గొంతుక డెస్క్** బీజాపూర్-దంతేవాడ అంతర్ జిల్లా సరిహద్దుల్లో జరిగిన ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు హతమయ్యారు.ఆపరేషన్‌లో ముగ్గురు డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ సిబ్బంది కూడా ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం04
డిసెంబర్2025

# మహిళల రక్షణ, భద్రత కోసం మఫ్టీ లో షి టీమ్స్ నిఘా సి. పి అంబర్ కిషోర్ ఝా .



ప్రజా గొంతుక న్యూస్/రామగుండం/రిపోర్టర్ నూక రాందాసు
మహిళలు, యువతుల రక్షణ కోసమే షీటీం ఉందని, మహిళల రక్షణ, భద్రత పోలీసు బాధ్యత లో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో షీ టీమ్స్ స్కూల్, కళాశాలలు, ఆఫీస్ లు ముగిసే సమయానికి స్కూల్స్, కళాశాల, బస్టాండ్ ప్రధాన కూడళ్ళ వద్ద ఎక్కువగా బాలికలు, మహిళలు ప్రయాణాలు చేసే సమయంలో వారిని ఏవైనా ఇబ్బందులు పెడుతున్నారా అని క్షేత్ర స్థాయిలో ప్రజల మధ్య సాధారణ జనాల వలె మఫ్టీ లో ఉంటూ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. మహిళల రక్షణ కోసమే షీటీం పని చేస్తుందని, కమిషనరేట్ పరిధిలో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్, పోక్సో కేసు, గుడచ్, బ్యాడ్ టచ్, ఆత్మహత్యలు, డ్రగ్స్, బాల్య వివాహాలు, మహిళా చట్టాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. సమస్య వచ్చినప్పుడు 100కు డయల్ చేస్తే తక్షణమే స్పందిస్తామన్నారు. టీ సేఫ్ యాప్, మహిళల భద్రత, రక్షణ చర్యలు, తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాల ద్వారా చైతన్య పరుస్తున్నామని వివరించారు. షీ టీమ్ సభ్యులు ప్రత్యక్షంగా ఫిర్యాదులు తీసుకుంటారని, లేదా ఆన్లైన్ క్యూఆర్ కోడ్, వాట్సాప్ ద్వారా కూడా స్వీకరిస్తామన్నారు. ఎవరైనా వేధింపులు, అసభ్య ప్రవర్తన, మాట్లాడడం వంటి సమస్యలు ఎదురైతే వెంటనే ధైర్యంగా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. బాలికలు, మహిళలు ఎక్కడ ఉన్నా భద్రతగా ఉండటం పోలీసు శాఖ ప్రధాన బాధ్యత. పోలీసు శాఖ మీకు అండగా ఉంటుంది. మీ భద్రత కోసం 24 గంటలు సిద్ధంగా ఉన్నాం, తప్పు చేస్తున్న వారి మీద చర్య తీసుకోవడానికి మీ సమాచారమే వారిపై చట్ట పరమైన చర్యలకు ఆధారం అన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700, పెద్దపల్లి జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 ,మంచిర్యాల జోన్ షీ టీమ్ నెంబర్ 8712659386 కు కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సీపీ సూచించారు.నవంబర్%-%2025 నెలలో రామగుండం కమిషనరేట్ షీ టీమ్స్ వద్ద ఫిర్యాదులు 68 పిటిషన్లు రామగుండం షీ టీం వాట్సాప్ నంబర్ ద్వారా , ప్రత్యక్షంగా షీ టీమ్స్ రామగుండం (పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలు) కార్యాలయాలకు ఇవ్వబడినవి.53 రెడ్ హ్యాండెడ్ ఫిర్యాదులలో 15 పిటిషన్లలో ఎఫ్ఐఆర్, 04 పెట్టీకేసులు %-% 04, కౌన్సిలింగ్ నిర్వహణ %-% 02, హెచ్చరించి వదిలివేసినవి %-% 05 ఉన్నాయి.? షీ టీమ్స్ పెద్దపల్లి %\&% మంచిర్యాల జిల్లాల్లో పబ్లిక్ ఉండే ప్రాంతాలు, పార్కులు, షాపింగ్ మాల్ ప్రాంతాల్లో డికాయ్ ఆపరేషన్లు నిర్వహించి మొత్తం 60 మంది ఆకతాయిలు లను పట్టుకుని పెట్టీకేసులు నమోదు చేసి, తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సిలింగ్ చేసి హెచ్చరించడం జరిగింది.?మొత్తం 53 రెడ్ హ్యాండెడ్ కేసుల్లోపెట్టీకేసులు %-% 05, కౌన్సిలింగ్ %-% 26, హెచ్చరించి వదిలివేయడం 22 కేసులు ఉన్నాయని సిపితెలిపారు.నవంబర్%-%2025 లో నిర్వహించిన 63 అవగాహన కార్యక్రమాలలోపెద్దపల్లి జిల్లా %-%29,మంచిర్యాల జిల్లా 34 లలో నిర్వహించారు.నవంబర్%-%2025 లో సందర్శించిన 232 హాట్ స్పాట్స్ లోపెద్దపల్లి %-117,%మంచిర్యాల %-% 115 జిల్లాలకు సంబంధించినవి అని తెలియజేశారు.

## కొండాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి బానోత్ కిమని నాయక్ గ్రామ అభివృద్ధి మెనిఫెస్టో విడుదల



ప్రజా గొంతుక ప్రతినిధి జి రమేష్ నాయక్డిసెంబర్ 03చిల్పూర్ మండలం కొండాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బానోత్కిమని నాయక్ మినిఫెస్టో విడుదలప్రభుత్వం తీసుకున్న ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన వారికి కేటాయించడం 200 గ్రామంలో ప్రధాన కూడలిలో %ఃజః% కెమెరా లు ఏర్పాటు చేయడం దేవాలయాల అభివృద్ధి మరియు మరమ్మతులు విధి దీపాల సంరక్షణ నూతన విధి దీపాల ఏర్పాటు గ్రామంలో ఉన్న యువతకు క్రీడా ప్రాంగణ ఏర్పాటు చేయడం గ్రామ గ్రంథాలయ ఏర్పాటుకు కృషిపెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయడంలి బస్టాండ్ ఆవరణలో షెల్టర్ ఏర్పాటు లి ప్రభుత్వ చేపట్టిన పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేయడం.ప్రభుత్వ పాఠశాల మరమ్మతులు మరియు సంరక్షణ కొండాపూర్ గ్రామ ప్రజలకు తెలియజేస్తున్న అభివృద్ధి చేసి చూపిస్తాంఆదరించి భారీ మెజార్టీ తో గెలిపించలని కోరుతున్న మీ బానోత్ కిమని



## అందరి సహకారం తో గ్రామ అభివృద్ధి

బిబిఆర్బిఎస్ సర్పంచ్ అభ్యర్థి దేవేందర్ నాయక్ ప్రజా గొంతుక ప్రతినిధి రమేష్ నాయక్డిసెంబర్ 03చిల్పూర్ కొండాపూర్ గ్రామమం లోజరిగిన ఇంటింటి ప్రచారం లో భాగంగాబిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుగులోతు దేవేందర్ నాయక్ మాట్లాడుతూఆశతో ఉన్న వాడికి అధికారం ఇస్తే దోచుకుంటాడు ఆశయంతో ఉన్న వాడికి అధికారం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తాడు నేను నమ్మిన నాప్రజల ఓట్లు, వారి ప్రేమ,ఆశీర్వాదం నాకు,అధికారం అభివృద్ధి మీకు (ప్రజా సంక్షేమం కోసం)విద్య,వైద్యం, ఆరోగ్యం, సాంకేతిక పరమైన వ్యవసాయం,రాజకీయ, సామాజిక మొదలగు అనేక రంగాలలో గ్రామాన్ని జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో ఆదర్శ గ్రామంగా తీర్చి దిద్దుతానని, మనస్ఫూర్తిగా మీ అందరి పై నమ్మకంతో మీ దేవేందర్ నాయక్ నేడు వ్యక్తుల మధ్యన, కులమతాల మధ్యన సంపన్నులు స్వార్థపూరిత రాజకీయాలకు స్థానం ఉన్న రోజులలో, నాలాంటి సామాన్యుడికి స్థానం కల్పించడం వల్ల గ్రామానికి ఎంతో ఉపయోగ పడుతుంది,అని పేర్కొన్నారు



## దివ్యాంగులు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అద్భుతాలు సృష్టించ గలరు ఎంపీడీవో అనిల్‌కుమార్

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి:ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ధర్మసాగర్ మండలంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాలున్న విద్యార్థులతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయురాలు సరస్వతి సమన్వయకర్తగా, మండల విద్యాధికారి డాక్టర్ రామ్ ధన్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల అభివృద్ధి అధికారి అనిల్‌కుమార్ మాట్లాడుతూ, దివ్యాంగుల కోసం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పునరావాస పథకాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అందుకోవచ్చు అని అభిప్రాయపడ్డారు. సానుభూతి, సమానత్వం, అందుబాటు ఇవే సమాజం పాటించాల్సిన విలువలని పేర్కొన్నారు.ఎంఈఓ డాక్టర్ రామ్ ధన్ మాట్లాడుతూ హెలెన్‌కెల్లర్, సుధాచంద్రన్, స్టీఫెన్ హాకింగ్ వంటి మహనీయులు ప్రపంచాన్ని మార్చిన ఉదాహరణలని, వారి స్ఫూర్తితో దివ్యాంగ విద్యార్థులు ముందుకు సాగాలని కోరారు.కాంప్లెక్స్ ఉపాధ్యాయుడు ధర్మప్రకాష్, గెజిటెడ్ హెచ్ఎమ్ మురళి మాట్లాడా ప్రత్యేక అవసరాలతో పిల్లలు ఆత్మవిశ్వాసంతో ఎదగడానికి సమాజం చేయూత అవసరమని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, గెలుపొందిన వారికి అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు..



## అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేస్తా

వలిగొండ డిసెంబర్ 3 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొత్త మల్లమ్మ వెంకటేశం మాట్లాడుతూ గ్రామానికి సేవ చేయడానికి పనిచేస్తానని ఆశీర్వదించి ఒక అవకాశం ఇవ్వండి అని అన్నారు భువనగిరి శాసనసభ్యులు ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్తానని అన్నారు



## 51వ అంతర్ జిల్లాల బాలికల తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ టోర్నమెంట్(అండర్- 20)

ప్రారంభోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే..... కుందూరు జయవీర్ రెడ్డిప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ షేక్ షాకీర్: హాలియా: డిసెంబర్:03నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా పట్టణ కేంద్రంలోనిటైం స్కూల్ లో నిర్వహించిన బాలికల కబడ్డీ టోర్నమెంట్ లో క్రీడ కవాతు తో స్వాగతం.జ్యోతి ప్రజ్వలన,జాతీయ పతాకం, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గారు.33 జిల్లాల నుండి,34 బాలికల కబడ్డీ జట్టుతో క్రీడ కవాతుతో,గౌరవ వందనాన్ని స్వీకరించిన గౌరవ అతిథి. బాలికల కబడ్డీ జట్టును ఉద్దేశించి విలువైన సూచనలు,సలహాలు,మెలుకవలు ఇచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని కబడ్డీ ఆటలో దేశంలోనే ప్రథమంగా ఉంచాలని,ఉత్తమ బాలికలుగా,మహిళలుగా దేశానికే ఉన్న తేవాలని సూచిస్తూ మన ప్రాంత క్రికెటర్ గౌరవ అరుంధతి లా మన ప్రాంతానికి మంచి పేరును తీసుకురావాలని గొప్పగా చెప్పారు.క్రీడల ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని హాలియా ప్రాంతంలో ఇండోర్ స్టేడియాన్ని ఏర్పాటుకు హామీ. ఈ ప్రారంభోత్సవంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ హఫీజ్ ఖాన్,హాలియా వ్యవసాయ కమిటీ చైర్మన్ మరియు వైస్ చైర్మన్,34 కబడ్డీ జట్టు బాలికల సభ్యులు,కబడ్డీ రాష్ట్ర అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,కార్యదర్శులు, మ్యాచ్ రిఫరీలు, కబడ్డీ కోచ్ లు,టైం స్కూల్ యాజమాన్యం,పట్టణ ప్రజలు,మండల యూత్ కాంగ్రెస్ నాయకులు,మండల నాయకులతో కలిసి హాజరైన స్థానిక శాసనసభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు



## చట్టసభలలో బీసీలకు 50% శాతం రిజర్వేషన్ల సాధనకై నిరసన ప్రదర్శన

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్
మంచిర్యాల పట్టణం బుధవారం పార్లమెంటులోబీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ విగ్రహం దగ్గర జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసినారు అనంతరం వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్న బీసీలకు చట్టసభలలో తగిన ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరం దేశ జనాభాలో 10 శాతం లేని అగ్రకులాలే దేశాన్ని రాష్ట్రాన్ని 79 సంవత్సరాలుగా పాలిస్తున్నారు దేశ జనాభాలో 60% ఉన్న బీసీలు పాలించబడుతున్నారు. ఇదేనా ప్రజాస్వామ్యం ఇదేనా సామాజిక న్యాయం అని అడుగుతున్నాం అలాగే పార్లమెంట్లో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 రాజకీయ పార్టీల నుండి 32 పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా ఉన్నాయి. 9 రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపినప్పటికీ బీసీ బిల్లు ఎందుకు ప్రవేశపెట్టడం లేదని బిజెపి ప్రభుత్వం బీసీ సమాజానికి చెప్పవలసిన అవసరం ఉందని డిమాండ్ చేస్తున్నాం. గత 40 సంవత్సరాలు చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఉద్యమాలు నడుస్తున్నప్పటికీ మా న్యాయమైన మా ప్రజాస్వామ్య వాటాకై ఉద్యమం చేస్తున్నప్పటికీ మా డిమాండ్ ను గత కాంగ్రెస్ ప్రభుత్వంగాని ఇప్పుడు అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం గానీ పెడచెవిన పెట్టడం అంటే ఇది పూర్తిగా బీసీల పట్ల వివక్షగా భావిస్తున్నాం ప్రజాస్వామ్యం సుస్థిరంగా ఉండాలంటే ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతా ఉండాలి ఇప్పటికైనా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఇప్పుడు నడుస్తున్న పార్లమెంటు సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో ఈ అంశాన్ని బీసీ సమాజం దృష్టికి తీసుకెళ్లి బీసీ సమాజం ముందు బిజెపిని దోషిగా నిలబడతామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ బీసీ నాయకులు గజ్జెల వెంకటయ్య, పాకపూరి భీమ్సెన్ వెంకటేశం, రాజేశం అంకం సతీష్, చలిమల అంజయ్య, అంకం సతీష్, పెద్దపల్లి సూరయ్య ,రాజన్న చారి , శెట్టిపల్లి గట్టయ్య, ధర్మాజీ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



## ప్రజల సహకారంతో అభివృద్ధి చేస్తా

వలిగొండ డిసెంబర్ 3 ప్రజా గొంతుక ప్రతినిధి వలిగొండ మండల పరిధిలోని వేములకొండ బి ఆర్ ఎస్ సర్పంచ్ అభ్యర్థి ఆకుల మల్లేశం మాట్లాడుతూ ఒక అవకాశం ఇవ్వండి ప్రజల అందరి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు గతంలో మాజీ శాసనసభ్యులు పైల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని మరొకసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానని గ్రామ ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆకుల వెంకన్న జనార్దన్ రెడ్డి మల్లేశం తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# తెలంగాణ రైజింగ్ సమ్మిట్ కు కాంగ్రెస్ అగ్రనేతలకు ఆహ్వానం. పాల్గొన్న ఎంపీ గడ్డం వంశీకృష్ణ.

ప్రజా గొంతుక న్యూస్/పెద్దపల్లి/రిపోర్టర్ నూక రామదాసుపెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణకు చెందిన పలువురు ఎంపీలతో కలిసి నేడు కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ లను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు.డిసెంబర్ 8%-%9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగబోయే తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025 కు హాజరు కావాల్సిందిగా వారిని ఆహ్వానించినట్లు ఎంపీ వంశీ తెలిపారు.ఈ సందర్భంగా రాష్ట్ర మౌలిక వసతులు, పెట్టుబడి అవకాశాలు, అభివృద్ధి ప్రాధాన్యతలు తెలంగాణ రైజింగ్ 2047 రోడ్‌మ్యాప్ పై చర్చించారు. ఈ విజన్ డాక్యుమెంట్‌ను గ్లోబల్ వేదికపై ఆవిష్కరించనున్నట్లు ప్రతినిధి బృందం వివరించింది.సమ్మిట్ తెలంగాణ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని, జాతీయ స్థాయిలో సహకారం అత్యంత ముఖ్యమని ఎంపీ గడ్డం వంశీకృష్ణ పేర్కొన్నారు.

# శ్రీ అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య అన్నప్రసాద వితరణ



ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) శ్రీ శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం లో భాగంగ బుధవారం రోజు శ్రీ కొయ్యడ సురేశ్ గౌడ్ గౌతమి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా చౌటుప్పల్ మండలం కొయ్యలగూడెం శ్రీ శ్రీ శ్రీ స్వయంభూ వరసిద్ధి వినాయక స్వామి దేవాలయం సన్నిధానం లో పడి పూజ కార్యక్రమం మరియు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాలధారణ భక్తులు స్వాములు పాల్గొన్నారు.



# అజిలాపురం కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ఎలిమినేటి సత్తిరెడ్డి.

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ):మునుగోడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు, అజిలాపురం సర్పంచ్ అభ్యర్థిగా ఎలిమినేటి సత్తిరెడ్డిని కాంగ్రెస్ పార్టీ మర్రిగూడ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ బుధవారం ప్రకటించారు.పార్టీ కార్యాలయంలో సమావేశమై, గ్రామనాయకుల అభిప్రాయం మేరకు, నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి ఆదేశాలను పాటిస్తూ, సత్తిరెడ్డి గెలుపుకు కృషి చెయ్యాలని రాందాస్ శ్రీనివాస్ సూచించారు. ఈ సందర్భంగా సత్తిరెడ్డి మాట్లాడుతూ, తనకు మద్దతును ప్రకటించిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారికి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్ గారికి, కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులకు, కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# బిజెపిటీఆర్ఎస్‌బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పారిజాత వెంకటేష్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం పీపల్ పహాడ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిజెపి బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి మునుకుంట్ల పారిజాత వెంకటేష్ గౌడ్ బుధవారం రోజు నామినేషన్ వేశారు.పారిజాత వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రిపల్ పహాడ్ గ్రామ ప్రజల సహకారంతో సర్పంచ్ అభ్యర్థీ గా నామినేషన్ వేయడం జరిగిందని తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం గ్రామ శ్రేయస్సు కోసం ప్రతి విషయంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేయడంలో ముందు ఉంటానని గ్రామ ప్రజలకు తెలియజేశారు గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించగలరని మనవి చేశారు.



# స్లాట్ బుక్ కాదు పత్తిఅమ్ముడు పోదు

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): కేంద్రం ప్రవేశపెట్టిన కాపాస్ కిసాన్ యాప్ రైతులకు శాపంగా మారింది .మాల్ వ్యవసాయ మార్కెట్ పరిధిలోని చింతపల్లి, మర్రిగూడ మండలాల్లోని మిల్లులను ఈ యాప్ లో చూపిస్తున్నప్పటికీ రైతులు పత్తి అమ్ముకోవడానికి స్లాట్ బుక్ కాకపోవడంతో ప్రజలు తీవ్రఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

# పాశం సంజయ్ బాబు ను సన్మానించిన ముదిరాజులు



ప్రజా గొంతుక న్యూస్:( చౌటుప్పల్) యాదాద్రి భువనగిరి జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన పాశం సంజయ్ బాబు ను చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామానికి చెందిన పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటీ అధ్యక్షులు జిన్నమొని రామకృష్ణ ముదిరాజ్ కాను జంగయ్య ముదిరాజ్ గట్టు లింగస్వామి ముదిరాజ్ కానుగు రవి ముదిరాజ్ తదితరులు శాలువాతొ సత్కరించి సన్మానించారు.సంజయ్ బాబు మాట్లాడుతూ మత్స్యశాఖ ద్వార సబ్సిడీలు,వలలు సంచార వాహనాలు ప్రతి ఒక్కటి మత్స్య కారులకు అందేవిదంగా నా నహకారం ఎల్లప్పుడు సంఘం సభ్యులుకు ఉంటుందని తెలిపారు.



# హరికృష్ణ చారిట ట్రస్టు ఆధ్వర్యంలో యాక్సిడెంట్ లో మృతి చెందిన కుటుంబానికి 50 కిలోల బియ్యం సహాయం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్ మంచిర్యాల జిల్లా నేన్నాల మండలం గన్ పూర్ గ్రామం లో ఇటీవల మృతి చెందిన కంబాల రాజేష్ నాలుగు రోజుల క్రితం యాక్సిడెంట్ జరిగి. చావు బతుకుల మధ్య హైదరాబాదులో ఒ ప్రైవేట్ ఆస్పత్రిలో మృత్యుతో పోరాడి చనిపోవడం జరిగినది మృతుడు వృత్తిరీత్యా ప్రైవేటు డ్రైవర్ నిరుపేద కుటుంబం కావడంతో వారి తండ్రి అయిన వెంకట్ కుటుంబ సభ్యులని పరమార్శించి వారికి చేయూతగా హరికృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంబాల నరసయ్య. 50 కిలోల బియ్యం వారి కుటుంబ సభ్యులకు ట్రస్ట్ సభ్యులతో కలిసి ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో ట్రస్ట్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ జాదు లింగంపల్లి రాజేష్ లింగంపల్లి వెంకటి కంబాల చందు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు



# అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక / మల్యాల డిసెంబర్ 03 కొండగట్టు లో జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు ముత్యంపేట సరస్వతీ గ్రామ సంఘం మరియు కొండగట్టు జై హనుమాన్ గ్రామ సంఘం బాధితుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడానికి గ్రామ సంఘంలో ఉన్న సంఘాలు అన్నియు కూడా పెద్ద మనసుతో నిత్యవసర వస్తువులు మరియు బియ్యం పంపిణీ చేశారు జై హనుమాన్ గ్రామ సంఘంలో ఉన్న సంఘాలు 20వేల నగదు ఆర్థిక సహాయం అందించారు ఇందులో భాగంగా జగిత్యాల్ ఏపీ డి మేడం సునీత, మల్యాల మండల ఏ పి ఎం దేవరాజ్, సీసీ గంగారాజం, మల్లేశం, కృష్ణమోహన్, అశోక్, మండల సమైక్య అధ్యక్షురాలు ఆమని, మండల కార్యదర్శి అన్విత, ఎమ్మెస్ అకౌంటెడ్ సరిత, గ్రామ సంఘాల అధ్యక్షులు, వివో ఏ పొన్నగంటి సుధా, ఆకుల సుమలత, గాజుల సుధా, బోట్ల లక్షిత, రజిత, జల, సంఘ సభ్యులు పాల్గొన్నారు

# ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేస్తా

అందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి పాటుపడత వలిగొండ పట్టణ కేంద్రాన్ని జిల్లాలో ఆదర్శంగా అభివృద్ధి చేస్తావలిగొండ సర్పంచ్ అభ్యర్థి వెంకట పాపిరెడ్డి వలిగొండ డిసెంబర్ 3 ప్రజా గొంతుక ప్రతినిధివలిగొండ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కుంభ%శీ% వెంకట్ పాపిరెడ్డి మాట్లాడుతూ ప్రజలు ఆదరించి గెలిపిస్తే ఎల్లప్పుడూ అండగా ఉండి మీకు సేవ చేస్తానని అన్నారు మంగళవారం ఇంటింటా ప్రచారం చేశారు వలిగొండ ప్రజల జీవనస్థితి గతులపై అవగాహన ఉందని ఒక అవకాశం ఇస్తే వలిగొండ గ్రామ రూపురేఖలు మారుస్తానని అన్నారు నేను మీ కు అందరికీ సుపరిచితుడనని నన్ను ఆశీర్వదించి ఓటెయ్యండి మీ అందరి చల్లని దీవెనలే నాకు శ్రీరామరక్ష అని అన్నారు సర్పంచ్ జనరల్ సీట్ కావడంతో తాను పోటీలో ఉన్నానని గ్రామ ప్రజలు పెద్ద మనసుతో ఆలోచించి ఓటు వేసి గెలిపిస్తే ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో 24 గంటలు గ్రామస్తులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని దశలవారీగా పూర్తి చేసి వలిగొండ పట్టణాన్ని జిల్లాలోని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లు తెలిపారు రాజకీయాలకు అతీతంగా తను పని చేస్తానని ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు నాలో ఎలాంటి స్వార్ధ ప్రయోజనాలు లేవని ఈ విషయం మీకు అందరికీ తెలుసని ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆయన కోరారు.



RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం04 డిసెంబర్2025




# నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన ఎస్ ఐ

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి/డిసెంబర్ 03:-మండల కేంద్రంలో పెద్ద మారూర్ గ్రామ పంచాయతీలో నిర్వహించు 2వ విడత గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరించు కేంద్రంను పరిశీలిస్తున్న చిన్నంబావి ఎస్ఐ ఏ. నాగరాజు, గ్రామ సిబ్బంది, ఎన్నికల అధికారులు కలిసి ఏర్పాట్లను పరిశీలిస్తూ నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగేందుకు సూచనలు ఇచ్చారు



# చిట్టబోయిన సుజాత మహేందర్ యాదవ్ సర్పంచ్ గా నామినేషన్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 03: మెదక్ జిల్లా. శివంపేట మండలం,గుండ్లపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా చిట్టబోయిన సుజాత మహేందర్ యాదవ్ బుధవారం రోజున మండల ప్రజా పరిషత్ యందు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గుండ్లపల్లి గ్రామ పెద్దలు, యువకులు , మహిళలు కులమత బేధాలు లేకుండా అన్న గెలుపుకై సమిష్టిగా పెద్ద ఎత్తున ర్యాలీగా బయల్దేరి రావడం జరిగింది.



# కొండగట్టుఅగ్ని ప్రమాద బాధితులకు జిల్లా సమైక్య మహిళా సంఘాల జగిత్యాల నుండి ఆర్థిక సహాయం



ప్రజా గొంతుక / మల్యాల డిసెంబర్ 03కొండగట్టు గ్రామంలోని అగ్ని ప్రమాదం జరిగిన బాధితుల కుటుంబాలకు గాను పెద్ద మనసుతో జిల్లా సమైక్య జగిత్యాల నుండి 1,50,000 రూపాయలను ప్రమాదం జరిగిన 30 కుటుంబాలకు గాను ఒక్కో కుటుంబం చొప్పున 5000 జిల్లా సమైక్య నుండి ఆర్థిక సహాయం అందించినారు అంతేకాకుండా ప్రమాదం జరిగిన కుటుంబాలకు మహిళా సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను మంజూరు చేస్తామని జగిత్యాల జిల్లా అదనపు గ్రామీణ అధికారి సునీత మాటల్లో తెలపడం జరిగింది. ఏపీ డి సునీత ఐదు స్టవ్వులని డొనేట్ చేశారు.బాధితుల కుటుంబాలకి ఆర్థికంగా మా నుంచి అందించే సహాయం మీకు ఎల్లప్పుడూ ఉంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో జిల్లా సమైక్య అధ్యక్షురాలు సరోజన, జిల్లా ప్రాజెక్టు మేనేజర్స్ రమేష్,నారాయణ,ఏపీఎం గంగాధర్, సి బి ఓ ఆర్డిటర్స్ దేవయ్య, సంతోష్, డిపిఎం నాగేశ్వరరావు, రమేష్,నారాయణ ఏపీఎం గంగాధర్, సి సి హుస్సేన్, విమోచన, గంగ రాజం,, కృష్ణమోహన్, మల్లేశం,అశోక్, మల్యాల మండల అధ్యక్షురాలు ఆమని, కార్యదర్శి అన్విత, మల్యాల మండల అకౌంటెంట్ సరిత, మల్యాల ముత్యంపేట వివోఏలు అధ్యక్షులు సంఘ సభ్యులు మరియు మల్యాల మండల ఏపీఎం దేవరాజ్ పాల్గొన్నారు



# సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేయొద్దు.జిల్లాఎస్పీ

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే ట్రాక్ పై ఉల్లిగడ్డ ఆకారంలోని నాటుబాంబును కొరికి ఒక కుక్క మృతి చెందడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తెలిపారు.రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని చెత్త పడేసే ప్రదేశం నుండి ఒక కుక్క తినేపదార్థంలా భావించి అడవిజంతువులను వేటాడటానికితయారుచేసిన నాటుబాంబును రైల్వే ట్రాక్ మీదకు తీసుకువచ్చి కొరకడంతో అది ప్రేలి కుక్క అక్కడికక్కడే మృతి చెందడంజరిగిందనిఎస్పీవివరించారు.నాటు బాంబులను చెత్తలో పడేసిన వ్యక్తుల గురించి పోలీసులు విచారణ చేపట్టడం జరిగిందని తెలిపారు.ఈ ఘటనలో మరేవిధమైన కోణం లేదని ఎస్పీనిర్ధారించారు.కావునా ఎవరూ కూడా సోషల్ మీడియాలో ఈ విషయంపై తప్పుడు ప్రచారం చేయొద్దని కోరారు.




# టిఆర్పీ పెన్ పహాడ్ మండల అధ్యక్షులుగా

ఆవుల అంజయ్య యాదవ్ ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 03)సూర్యాపేట: సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షులుగా ఆవుల అంజయ్య యాదవ్ నియమితులయ్యారు. ఈ మేరకు సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో టిఆర్పీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ లు బుధవారం నియామకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల సహకారంతో బహుజన కులాలను చైతన్యవంతులు చేస్తూ బహుజన రాజ్యాధికారం దిశగా కృషి చేస్తానని తెలిపారు. స్వాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు గడిచినా బహుజన కులాల జీవితాల్లో మార్పు రాలేదని తక్కువ శాతం ఉన్న అగ్రకులాలే పెత్తనం చెలాయిస్తున్నాయని ఇక వారి ఆటలు సాగవని రోజురోజుకీ బహుజన కులాల్లో చైతన్యం పెరిగిందని చెప్పారు. తన నియామకానికి కృషి చేసిన టిఆర్పీ జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య, ప్రధాన దర్శి మీర్ అక్బర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.

# కోర్ట్ బార్ అసోసియేషన్ మెంబర్షిప్ కు దరఖాస్తు చేసిన న్యాయవాది మొగలయ్య



ప్రజా గొంతుక న్యూస్: (చౌటుప్పల్) మున్సిపాలిటీ పరిధి తంగడపల్లి గ్రామానికి చెందిన న్యాయవాదిగా నూతనంగా హైకోర్టు బార్ కౌన్సిల్ ఎన్రోల్మెంట్ పత్రం,గుర్తింపు కార్డు పొందిన గట్టు మొగలయ్య ముదిరాజ్ బుధవారం రోజున చౌటుప్పల్ కోర్ట్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరవ న్యాయవాది బాల్యం వెంకటాచలం ని కలిసి బార్ మెంబర్షిప్ కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ యువ న్యాయవాదులు రావడం మంచి పరిణామము, న్యాయవాద వృత్తి గౌరవాన్ని పెంచుతూ వచ్చిన ప్రజలకు న్యాయం జరిగే %స్త్రజ% విధంగా నడుచుకోవాలని చెప్పారు, గట్టు మొగలయ్య బార్ అసోసియేషన్ అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా..

అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి పాటుపడుత.గ్రామాన్ని జిల్లాలో ఆదర్శంగా అభివృద్ధి చేస్తా..మీ అందరి చల్లని దీవెనలే నాకు శ్రీరామరక్ష' నీర్నెముల కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డిభువనగిరి డిసెంబర్ 3 ప్రజా గొంతుక ప్రతినిధిరామన్నపేటజిమండలంలోని నీర్నెముల గ్రామ సర్పంచ్ గా ప్రజలు ఆదరించి గెలిపిస్తే ఎల్లప్పుడు అండగా ఉ%శీ%డి సేవ చేస్తానని అన్నారు. ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన ఉందని ఒక్క అవకాశం ఇస్తే నీర్నెముల గ్రామ రూపురేఖలు మారుస్తానని నీర్నెముల గ్రామ సర్పంచ్ అభ్యర్థి కందిమల్ల గోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన నీర్నెముల గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను మీ ఇంటి పెద్ద కొడుకుగా వచ్చాను.. నన్ను ఆశీర్వదించి ఓటేయండి.. మీ అందరి చల్లని దీవెనలే నాకు శ్రీరామరక్ష' అన్నారు. సర్పంచ్ గా జనరల్ కావడంతో తాను పోటీలో ఉన్నానని గ్రామ ప్రజలు. పెద్దలు పెద్ద మనసుతో ఆలోచించి ఓటు



వేసి గెలిపిస్తే 24 గంటలు గ్రామస్తులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. గత పది సంవత్సరాల నుండి జర్నలిస్ట్ గా పనిచేస్తు ప్రజలకు ప్రభుత్వానికి వారథిగా పనిచేస్తు గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని దశలవారీగా పూర్తి చేసి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి కంకనం కట్టుకున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా తాను పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎన్నికల అప్పుడు కొంతమంది రాజకీయ నాయకులు ఓట్ల కోసం వస్తుంటారని. అభ్యర్థి ఏ పార్టీ వాడో ప్రజలు తెలుసుకుని ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు లేవని. ఈ విషయం గ్రామస్తుల అందరికీ తెలుసునని ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆయన పేర్కొన్నారు.




# భవిత సెంటర్లో దివ్యాంగుల దినోత్సవం

(ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడలో భవిత సెంటర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్స హాని నిర్వహించారు. వివిధ పాఠశాలలకు చెందిన దివ్యాంగ విద్యార్థులకు వారి హక్కులు అవకాశాలపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు .మండల విద్యాధికారి శ్రీనివాస్ ,ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరాం అతిథులుగా హాజరై మాట్లాడారు, సమాజ పురోగతికి వైకల్యాన్ని కలుపుకొని ఉన్న సమాజాలు అవసరమని, దివ్యాంగులకు సహకారం అందించాలని కోరారు.



# బిజెపి తరపున ఏకగ్రీవంగా విజయం సాధించిన వార్డ్ సభ్యులు

ప్రజా గొంతుక / మల్యాల డిసెంబర్ 03మల్యాల మండల పరిధిలో జరిగిన వార్డ్ సభ్యుల ఎన్నికల్లో బిజెపి తరపున ఐదుగురు అభ్యర్థులు ఏకగ్రీవంగా విజయం సాధించారు. లంబాడిపల్లి గ్రామం నుంచి పత్రి కోటేష్, మాధవినేని నీరజవీరేందర్, కట్ల జ్యోతి, తక్కలపల్లి గ్రామం నుంచి కందుల వినోద్, మ్యాడంపెల్లి గ్రామం నుంచి పోరెడ్డి రంజిత్‌లు బిజెపి అభ్యర్థులుగా ఎన్నికయి ఏకగ్రీవంగా గెలుపొందారు.ఈ సందర్భంగా బిజెపి నాయకులు విజేతలను అభినందిస్తూ, ప్రజల విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రాంతీయ అభివృద్ధి కోసం అంకితభావంతో పని చేస్తామని వారు తెలిపారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# భవిత కేంద్రం నందు ఘనంగా దివ్యాంగ దినోత్సవ వేడుకలు : భీమారం మండల విద్యాధికారి

భీమారం మండల ప్రజా గొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: మండలం భవిత కేంద్రం నందు దివ్యాంగ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దివ్యాంగ పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి దివ్యంగా పిల్లల తల్లిదండ్రులకు అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం నందు ముందుగా పిల్లలను రిజిస్ట్రేషన్ చేసిన అనంతరం ఈ సమావేశం ను ఉద్దేశించి మండల విద్యాధికారి శ్రీనివాస్ గారు మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలు భవిత కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి అని సూచించారు.భవిత కేంద్రం నందు ప్రత్యేక ఉపాధ్యాయులుగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉన్నారు అని ఈ భవిత కేంద్రం నందు దివ్యాంగ పిల్లలకు ప్రత్యేక విద్యాబోధన తో పాటు ఫిజియోథెరపీ క్యాంప్ లు ,తల్లి తండ్రుల అవగాహన కార్యక్రమాలు ,ఇంటి వద్ద విద్యా కార్యక్రమాలు ,గ్రహణ మొర్రి,గ్రహణ శూల ఆపరేషన్ లు,అవసరమయిన ఉపకరణాలు అందించడం జరుగుతుంది అని మండల విద్యాధికారి తెలిపారు.అదే విధంగా మండల ప్రత్యేక ఉపాధ్యాయులు సమ్మయ్య గారు మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు స్కాలర్ షిప్ లు,ట్రాన్స్పోర్ట్ అలోవెన్స్, పాఠశాలకు తల్లి తండ్రుల సహకారం తో వచ్చి పిల్లలకు ఎస్కార్ట్ అలోవెన్స్ ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు.మీటింగ్ అనంతరం దివ్యాంగ పిల్లలకు,తల్లి తండ్రులకు భోజన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం నందు ప్రత్యేక అవసరాలు గల దివ్యాంగ పిల్లలు, తల్లి తండ్రులు, ఉపాధ్యాయులు ,ఎం ఐ ఎస్ కో ఆర్డినేటర్ సునీల్ ,మండల సీసీవో ఇంతియాజ్, మండల సీ ఆర్ పి సాగర్ గారు పాల్గొన్నారు.



# ప్రజలకు అందుబాటులో ఉంటా అవకాశం కల్పించండి

కొండ హరిక విజయ్ కుమార్ గౌడ్ ప్రజా గొంతుక న్యూస్ (చౌటుప్పల్) చౌటుప్పల్ మండలం దేవలమ్మ నాగారం గ్రామంలో బుధవారం రోజున బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా కొండ హరిక విజయకుమార్ గౌడ్ నామినేషన్ వేశారు.హరిక విజయ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు సేవ చేయడానికి నాకు ఒక అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలను కోరారు గ్రామం యొక్క పరిస్థితులు అన్ని విధాలుగా తెలుసని గతంలో రెండుసార్లు వార్డ్ మెంబర్ గా ఉపసర్పంచ్ గా పనిచేశానని ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించానని తెలియజేశారు. ఈసారి సర్పంచ్ గా గెలిపించినట్లయితే గ్రామ అభివృద్ధి కోసం ముందుండి అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలియజేశారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపించాలని కోరారు ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సురుకంటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కొండ హరిక విజయ్ కుమార్ ను అత్యధిక మెజార్టీతో సర్పంచ్ గా గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. రాజకీయంగా గ్రామ పరంగా అన్నిరకాలుగా అనుభవం ఉన్నటువంటి వారు హరిక విజయ్ కుమార్ కాబట్టి గ్రామ ప్రజలు హరిక విజయ్ కుమార్ ను గెలిపించాలని శ్రీనివాస్ రెడ్డి కోరారు.

# నామినేషన్ పత్రాల పరిశీలనలో

## జాగ్రత్త వహించాలి కలెక్టర్ దీపక్ కుమార్



భీమారం మండల ప్రజాగొంతుక ప్రతినిధి చంద్రశేఖర్ నాంపల్లి: రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ పత్రాల పరిశీలనలో జాగ్రత్త వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని కన్నెపల్లి మండలంలోని జనకాపూర్ గ్రామపంచాయతీలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్లను పరిశీలించి అర్హుల, అనర్హుల జాబితా పూర్తి వివరాలతో రూపొందించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులో జాగ్రత్త వహించాలని, విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మండల తహసిల్దార్ రామ్ చందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి సందర్శించారు. ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, ఈ క్రమంలో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మీ ఇంటి పెద్ద కొడుకుగా వచ్చా . ఆశీర్వదించి గెలిపించండి . సర్పంచ్ అభ్యర్థిగా:తోటకూరి లక్ష్మణరావు.



సత్తుపల్లి డిసెంబర్ 3 మన సాక్షి న్యూస్:ఆశీర్వదించి గెలిపించండి.అభివృద్ధి చేసి చూపిస్తా.అందరి సహకారంతో గ్రామాభివృద్ధికి పాటుపడుత.గ్రామాన్ని జిల్లాలో ఆదర్శంగా అభివృద్ధి చేస్తా..మీ అందరి చల్లని దీవెనలే నాకు శ్రీరామరక్ష.సత్తుపల్లిమండలంలోని, సిద్దారం గ్రామ సర్పంచ్ గా ప్రజలు ఆదరించి గెలిపిస్తే ఎల్లప్పుడు అందగా ఉ%శీ%డి సేవ చేస్తానని అన్నారు. ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన ఉందని ఒక్క అవకాశం ఇస్తే సిద్దారం గ్రామ రూపురేఖలు మారుస్తానని, గ్రామ సర్పంచ్ అభ్యర్థి, తోటకూరి లక్ష్మణ్ రావు. అన్నారు. గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను మీ ఇంటి పెద్ద కొడుకుగా వచ్చాను.. నన్ను ఆశీర్వదించి ఓటేయండి.. మీ అందరి చల్లని దీవెనలే నాకు శ్రీరామరక్ష అన్నారు. సర్పంచ్ ఎస్ టీ. కావడంతో తాను పోటీలో ఉన్నానని గ్రామ ప్రజలు. పెద్దలు పెద్ద మనసుతో ఆలోచించి ఓటు వేసి గెలిపిస్తే 24 గంటలు గ్రామస్తులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని దశలవారీగా పూర్తి చేసి గ్రామాన్ని, ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా తాను పనిచేస్తానని పేర్కొన్నారు. ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తెలుసుకుని ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని ఆయన పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గా ఏకగ్రీవంగా ఎన్నికైన.....షేక్ కరీం



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:03 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలం, కాశవారి గూడెం గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గా ఏకగ్రీవంగా ఎన్నికైన షేక్ కరీం కి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన నాగార్జునసాగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ %ఉ%రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు కూరాకుల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చెదురుపల్లి రాములు, సురభి రాంబాబు మరియు కాశవారి గూడెం గ్రామ నాయకులు పాల్గొన్నారు..


# ఒక్క నామినేషన్ దాఖలు కానీ గ్రామ పంచాయతీ..... పేరూరు



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్: 03నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం అనుముల మండలం పేరూరు గ్రామ పంచాయితీ ఎలక్షన్ రిజర్వేషన్ ఎస్టీ మహిళ.ఊర్లో అసలు ఎస్టీ మహిళ లేదు.ఎనిమిది వార్డులకు గాను నాలుగు వార్డులు ఎస్టీ రిజర్వుడ్.గ్రామములో ఉన్నటువంటి పార్టీలకు అతీతంగా అందరూ కలిసి ఎలక్షన్ బహిష్కరణ చేశారు

# శ్రీ గురు పీఠంలో దత్త జయంతి వేడుకలు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 03: మెదక్ జిల్లా. శివంపేట మండలం గూడూరు గ్రామంలో నూతనంగా నిర్మితమైన ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ గురు పీఠం దేవాలయంలో దత్త జయంతి పురస్కరించుకొని గురువారం రోజున ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఉదయం 6:00 నుండి వేద పండితులైన పూజారి ఆధ్వర్యంలో దత్తాత్రేయ స్వామి వారికి అభిషేకాలు, మధ్యాహ్నం ఒంటిగంటకు అన్న వితరణ కార్యక్రమాన్ని శ్రీ గురు పీఠం ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగోని శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో, మరియు ఆలయ ట్రస్ట్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడతాయని తెలపడం జరిగింది. కావున మండలంలోని భక్తులు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై దత్తాత్రేయ స్వామి కృపకు పాత్రులుగా కలరని శ్రీ గురు పీఠం ట్రస్ట్ కోరుచున్నారు.




# ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం



మనోహరాబాద్ 03డిసెంబర్(ప్రజా గొంతుక)అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంను పురస్కరించుకొని మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం కాళ్లకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భవిత కేంద్రంలో దివ్యాంగుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వెంకట స్వామి పాల్గొన్నారు.విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు ఆటల పోటీలు,చిత్రలేఖనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.మండల విద్యాధికారి మాట్లాడుతూ దివ్యాంగుల పిల్లలను ఉన్నత చదువులు చదివించేటట్లు తల్లిదండ్రులు ప్రోత్సహించాలని,వారిని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని,వారి భవిష్యత్తుకు భవిత కేంద్రానికి పంపాలని తల్లిదండ్రులను కోరినారు.ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల కోసం ప్రత్యేక పద్ధతుల ద్వారా ప్రత్యేక శిక్షణ కలిగిన ఉపాధ్యాయులు ప్రత్యేక పద్ధతుల ద్వారా విద్యార్థులకు బోధన అందిస్తారని,వివిధ రకాల వైకల్యాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. అనంతరం తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నర్సింగం,పాఠశాల ఇన్చార్జ్ ఉపాధ్యాయురాలు ఉమాదేవి,భవిత కేంద్రం ఉపాధ్యాయురాలు రజిని,స్టెల్లా రాణి,కవిత,రత్నశ్రీ,ముఖిద్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చిన్న కోర్పులు గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బానోతు అనిత బద్రు నాయక్ ఏకగ్రీవం



ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి వరంగల్ జిల్లా నెక్కొండ మండలం చిన్న కొర్పోల్ గ్రామంలో ఈ రోజు కాంగ్రెస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీ బిజెపి సిపిఎం నాయకులు కార్యకర్తలు యూత్ సంఘాలు మహిళా సంఘాలు అందరూ కలిసి ఎస్టి మహిళ సర్పంచ్ రిజర్వేషన్ కావడంతో అందరూ కలిసి సమావేశం ఏర్పాటు చేసి అందరి అభిప్రాయం మేరకు గ్రామ అభివృద్ధిలో భాగంగా అన్ని రకాలుగా గ్రామం వెనకబడి ఉన్నందున మన గ్రామాన్ని మనమే అభివృద్ధి చేసుకుందామనే ఆలోచనతో అందరి అభిప్రాయం మేరకు భానోత్ వనిత బద్రు నాయక్ ను సర్పంచిగా ఏకగ్రీవ తీర్మానం చేశారు గ్రామంలో మహిళలు యువకులు ప్రజలు ఏకగ్రీవం చేసినందుకు సహకరించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు టిపిసిసి మెంబర్ సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో ఏకగ్రీవం సర్పంచ్ భానోత్ అనిత బద్రు నాయక్ ను కాంగ్రెస్ పార్టీలో టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధరంగా పార్టీలో ఆహ్వానించారు రంజిత్ రెడ్డి ఆధ్వర్యంలో పబ్బతి సుధాకర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కీ అశోక్ , వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి , డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్, రావుల మహిపాల్ రెడ్డి , చిన్న కొర్పోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల వేణుగోపాల్, గంగాపూర్ చంద్రమౌళి, బొడ్డుపల్లి యాకయ్య, పులి రాజు, బత్తిని ఎల్లయ్య, బొడ్డుపల్లి మొగిలి , ఆత్మకూరి శ్రీనివాస్, కొయ్యడ సాంబయ్య , కొయ్యడ ఐలయ్య , కొయ్యడ రాజు, ఆత్మకూరు చిన్న శ్రీనివాస్ , ఆత్మకూరు పెద్ద శ్రీనివాస్, పాడాల రాజు, తోగరు ఆగములు, బొల్లం యాకయ్య, కాసాని అశోక్, కాసాని వీరస్వామి, పులి రంజిత్, ఆత్మకూరి సతీష్ , లింగాల వెంకన్న , మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇతర మహిళా సంఘ నాయకులు యూత్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం04 డిసెంబర్2025

## ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించండి...

# సీఐ సతీష్ రెడ్డి.ఎస్సై సాయి ప్రశాంత్



నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్: 03గ్రామ పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రజలు సహకరించాలని హాలియా సీఐ సతీశ్ రెడ్డి కోరారు. మంగళవారం ఎస్ఐ సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో మాదారిగూడెం, హాజరిగూడెం గ్రామాల్లో ఎన్నికలపై ప్రజలకు అవగహన కార్యక్రమం నిర్వహించారు.సీఐ, ఎస్ఐ మాట్లాడుతూ.. ఎన్నికలు ప్రశాంతంగా నిస్పాక్షపాతంగా జరగడానికి ప్రజలు సహకరించాలని, బెదిరింపులు, గుంపు గొడవలు, మద్యం లాంటి ప్రలోభాలకు నాయకులు గురి చేయొద్దన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఆవుల రాజిరెడ్డి. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 03:మెదక్ జిల్లా. నర్సాపూర్ నియోజకవర్గంలో నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ,బిఆర్ఎస్ నాయకులు, శివంపేట మండలంలోని పలు చెన్నపుర్, గూడూరు గ్రామాలలో నుంచి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు.




జోగులాంబ గద్వాల జిల్లా దివ్యాంగుల సోదరి సోదరా మనులకు ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కేంద్రంలోని మొబైల్ షాప్ కుమ్మరి వీదికి చెందిన వికలాంగు శ్రీనివాసులు.

–జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 (ప్రజా గొంతుక ):



# ప్రపంచ వికలాంగుల దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలో ర్యాలీ

– జిల్లా వికలాంగుల సేవా సంఘం అధ్యక్షుడు చంటిబాబు ఆధ్వర్యంలో జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3( ప్రజా గొంతుక ): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వివిధ మండలాల నుండి వికలాంగుల సోదరీ సోదరా మ ణులు ఈ ర్యాలీలో పాల్గొన్నారు. అలాగే పాత బస్టాండు,గాంధీ చౌక్, రాజీవ్ మార్క్,కొత్త బస్టాండు, కృష్ణవేణి చౌ, మీదుగా ర్యాలీ నిర్వహించారు. మరియు ప్రపంచ వికలాంగుల దినోత్సవం సంద ర్భంగా అధ్యక్షుడు చంటి బాబు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు వికలాంగుల పట్ల చట్టసభలో అన్ని అవకాశాలు కల్పించాలని ఆయన అన్నారు. విద్యా, వైద్యం, నిరు ద్యోగిత, జీవనోపాధి, ప్రభుత్వ పథకాలు, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం 5 శాతం రిజర్వేషన్, కల్పించాలని ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నేడు ప్రపంచంలో 193 దేశాలు వికలాంగుల దినోత్సవం డిసెంబర్ 3 ను ప్రతి దేశం కూడా జరుపుకుం టున్నారని ఆయన తెలియపరి చారు వికలాంగులు అనేవారు సమాజంలో తక్కువ ఏం కాదని, అలాగే సకలాంగులతో, వికలాంగు లు ఛాలెంజ్ చేస్తూ.. అన్ని రంగాల లో.. వికలాంగులు రాణిస్తున్నారు అని గుర్తు చేశారు. అలాగే వికలాం గులు అనేవారు సమాజంలో ఆత్మవిశ్వాసంతో, పట్టుదల, శక్తి సామర్థ్యాలతో, సొంతంగా తమ పనులు చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో వివిధ మండలాల వికలాంగుల సోదరి సోదరా మనులు అందరూ పాల్గొని ఈ ర్యాలీని విజయవంతం చేశారు.



# తల్లాడ మండలం పినపాక గ్రామ

## పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుర్రం శ్రీను

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి'నరసింహారావు తల్లాడ మండలం పినపాక గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుర్రం శ్రీను గారి నామినేషన్ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గారు పాల్గొని కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుర్రం శ్రీను గారికి వార్డు మెంబర్స్ కి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ గారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను జనానికి వివరించి మనమందరం కాంగ్రెస్ పార్టీ తరఫున స్థానిక సంస్థల్లో విజయం సాధించాలని ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించడం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైరా మార్కెట్ వైస్ చైర్మన్ కాపా సుధాకర్ గారు, జక్కంపూడి కిషోర్, కాపా మహేష్, తేలపుట్ట బుష్, తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ జమాల్, పినపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల వారందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## రిటర్నింగ్ అధికారులు తిరస్కరించిన నామినేషన్ల పై

# వచ్చిన అప్పీళ్లను పరిశీలించిన.. ..జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:03 గ్రామపంచాయతీ ఎన్నికలలో భాగంగా నల్గొండ రెవెన్యూ డివిజన్ పరిధిలో రిటర్నింగ్ అధికారులు తిరస్కరించిన నామినేషన్ల పై వచ్చిన అప్పీళ్లను జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఆర్డీవో కార్యాలయంలో పరిశీలించారు.నల్గొండ డివిజన్ పరిధిలోని 9 మండలాలలో రిటర్నింగ్ అధికారులు తిరస్కరించిన నామినేషన్ల పై 19 అప్పీళ్లు రాగా, అప్పిళ్లపై నిబంధనల ప్రకారం ఆర్ ఓ ల సమక్షంలో పరిశీలించి ఆర్డిఓ రూపొందించిన జాబితాను, తీసుకోన్న నిర్ణయాలను ఆమె పరిశీలించారు. కాగా వచ్చిన 19 అప్పీళ్లలో 15 తిరస్కరణకు గురికాగా, 4 అప్పిళ్లు అంగీకరించినట్లు ఆర్ డి ఓ అశోక్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు వివరించారు. కాగా చండూరు డివిజన్ కు సంబంధించి నామినేషన్ల పై 3 అప్పీళ్లు రాగా, రెండు తిరస్కరణ అయ్యాయని, ఒకటి అంగీకరించడం జరిగిందని చండూరు ఆర్డీవో శ్రీదేవి తెలిపారు.





## 23 వారాలుగా దిగ్విజయంగా కొనసాగుతున్న

# హనుమాన్ చాలీసా పారాయణం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల ధర్మ రక్షణ సమితి ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం.23. మంగళవారం.రైస్ పేట గ్రామంలో పడిగల నారాయణ హైమావతి దంపతుల ఇంటి వద్ద ఎంతో వైభవంగా జరిగింది ప్రతి మంగళవారం ఒకరి ఇంటి వద్ద హనుమాన్ చాలీసా పారాయణం చేయాలని సంకల్పంతో ఈ రామ కార్యములో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ధర్మ రక్షణ సమితి సభ్యులు కోరుచున్నారు.ఈ కార్యక్రమంలో దల్లి సత్యనారాయణ రెడ్డి,గోరింట్ల వెంకటేశ్వరరావు,బొంతు రాజ్యలక్ష్మి,మీసాల సరస్వతి,తాళ్లూరి వరలక్ష్మి,శేశెట్టి మంజుల,తోటపల్లి చంద్రకళ,తదితరులు పాల్గొన్నారు.

# ఏకగ్రీవం ఎన్నికైన మిర్జాపురం సావిత్రిమిర్జాపురం



జోగులాంబ గద్వాల జిల్లా దరూర్ మండలం డ్యాగదొడ్డి గ్రామంలో లో సర్పంచ్ గా బిజెపి అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికైన మీర్జాపురం సావిత్రి రామచంద్ర రెడ్డి నేడు గద్వాల జిల్లా కేంద్రంలో వారి నివాసంలో శాలువా తో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేసిన బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, దరూర్ మండల ఎన్నికల ఇంచార్జి బండల వెంకట రాములు జిల్లా ప్రధాన కార్యదర్శిలు రవికుమార్ ఎక్బోటే, శ్యామ్ రావ్, బిజెపి నాయకులు మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మల్లవరం గ్రామ అభివృద్దే లక్ష్యంగా-పూల కళ్యాణి



ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు మల్లవరం గ్రామ అభివృద్దే లక్ష్యంగా, ఎన్నో అడ్డంకులు దాటుకుని, గ్రామ ప్రజలకు అవినీతి, బంధుప్రీతి, పక్షపాత రహిత పాలన అందించడానికి సర్పంచ్ గా నామినేషన్ వేయడం జరిగింది. సమర్థవంతమైన, అవినీతి రహిత పాలనా అందించడానికి ప్రజలందరూ సహకరించాలని కోరుకుంటున్నా.

# సైబర్ నేరాలపై అవగాహన



ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం: మండలంలోని దుమ్ముగూడెం గ్రామంలో గల ప్రభుత్వ గిరిజన బాలుర వసతి గృహంలో దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఇతరులకు ఓటిపి తెలపకూడదని సూచించారు. బ్యాంకు ఎకౌంటు, ఏటీఎం పిన్, ఆధార్, పాన్ కార్డ్ వివరాలు వంటివి కూడా ఎవరికి షేర్ చేయకూడదు అన్నారు. ముఖ్యంగా సామాజిక మాధ్యమాల్లో వచ్చే గుర్తు తెలియని సందేశాలపై క్లిక్ చేయకూడదు అన్నారు. ఎవరైనా ఫోన్ చేస్తే డిజిటల్ అరెస్ట్ అని తెలిపిన భయపడకూడదు అని అప్రమత్తంగా ఉండి సైబర్ నేరాల నుంచి బయటపడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు, వసతి గృహం సిబ్బంది పాల్గొన్నారు.

# డివైడర్ను ఢీకొన్న కారు ముగ్గురు యువకులు మృతి






సత్తుపల్లి డిసెంబర్ 3 ప్రజా గొంతుకు న్యూస్:సత్తుపల్లి పట్టణం.ప్రభుత్వం హాస్పటల్. వియం.బంజర వైపు నుండి సతుపల్లి వెళ్తు కిష్టారం, అంబేద్కర్ కాలనీ వద్ద రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్ను బలంగా ఢీ కొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు యువకులు సత్తుపల్లి కొంపల్లి కాలనీ చెందిన విద్యార్థులు సిద్దెసి జయ్ 18సం, మార్సకట్ల శశి, 11సం, చంద్రుగొండ మండలం, మహబూబ్ నగర్ చెందిన సాజిద్ 25 సం, అక్కడికక్కడే మృతి చెందగా పార్థివదేహాలని సత్తుపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించగా విషయం తెలుసుకున్న సత్తుపల్లి నియోజకవర్గం%అ% ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్. రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్. హాస్పటల్ మార్చరీలో పార్థివదేహాలని సందర్శించి, వారి కుటుంబ సభ్యులకు వారి మరణం పట్ల ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ






# హైదరబాద్ కు చెందిన ఓగిలి శెట్టి శంకర్ అరెస్టు

ప్రజాగొంతుక న్యూస్ //సత్తుపల్లి ప్రతినిధి అద్దంకి నరసింహారావు సత్తుపల్లి ఏసిపి వసుంధర యాదవ్ గారీ ఆదేశాల మేరకు పత్తి కొనుగోలు కాటాలలో నకిలీ ఫోర్జరీ చేసిన చిప్ లను పెట్టి రైతులను మోసం చేస్తున్న అటువంటి కాటాలను తయారు చేస్తున్న ఆర్గనైజర్ అయిన హైదరబాద్ కు చెందిన ఓగిలి శెట్టి శంకర్ మరియు జంపాల కోటేశ్వరరావు లను అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ కు తరలించనైనది రాష్ట్రస్థాయిలో అనేకమందికి నకిలీ కటాలను సరఫరా చేస్తున్న వ్యక్తులను తల్లాడ పోలీస్ వారు అరెస్టు చేయడం జరిగింది వారి వద్ద నుండి ఐదు మదర్ బోర్డులు పిసిబి నాలుగు చీప్ల రెండు కాంటాలు ఇతర ఎక్విప్మెంట్ను సీజ్ చేయడం జరిగింది. దీనిద్వారా కొత్తగా ఫోర్జరీ చేయబడ్డ నకిలీ కాటా లు మార్కెట్లోకి రావడానికి అవకాశం లేకుండా కట్టడి చేయడం జరిగింది



# ప్రిసైడింగ్ ఆఫీసర్లకు శిక్షణ

ప్రజా గొంతుక ప్రతినిధి/ దుమ్ముగూడెం:మండలంలో ఈనెల 11వ తేదీన జరిగే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో స్థానిక గంగోలు రైతు వేదిక భవనంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రీసీడింగ్ ఆఫీసర్స్ (పీవో) లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం జరిగిన కార్యక్రమంలో తాసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్ రామ్, ఎంపీఓ వీరారెడ్డి, ఎంఈఓ సున్నం సమ్మయ్య పాల్గొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో 296 మంది పాల్గొన్నారు. 180 మందికి ఉదయం పూట, 116 మందికి మధ్యాహ్నం పూట శిక్షణను అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 10వ తేదీన పోలింగ్ సామాగ్రి తీసుకొని బస్సు ద్వారా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అదేవిధంగా బ్యాలెట్ బాక్స్ పనితీరు, బ్యాలెట్ పేపర్, బ్యాలెట్ పేపర్ సీల్స్, బ్యాలెట్ అకౌంట్ షీట్, పీవో డైరీ, స్టేషనరీ, నాన్ స్టేషనరీ అంశాలపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్ ప్రభాకర్, రత్నాకర్, శ్రీను, సాయి కృష్ణ పాల్గొన్నారు.



# మూడవవిడతలోభాగంగా తొలినామినేషన్,దాఖలు.

చాగాపురంగ్రామసర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా బుస్కలి సావిత్రమ్మ.ప్రజాగొంతుకజిల్లాప్రతినిధి ఎద్దుల దేవేందర్ రెడ్డి జోగులాంబ గద్వాల జిల్లా. మూడవవిడతస్థానికఎన్నికలలోభాగంగాజోగులాంబ గద్వాల జిల్లా అలంపురంనియోజకవర్గంఇటిక్యాలమండలంలోని చాగాపురం గ్రామ సర్పంచ్,స్వతంత్రఅభ్యర్థిగా బుస్కలిసావిత్రమ్మ ను ఎండి మతీన్ భాష బలపరచగా రిటర్నింగ్ అధికారిడి.రాజు,ఏఆర్ ఓరమేష్,గుప్తాసమక్షంలోతొలినామినేషన్,దాఖలు చేశారు. ఆమెతోపాటు ఐదుగురు వార్డు సభ్యులు కురువ ఆంజనేయులు,సరస్వతి కే పరుష రాముడు కురువ గోవర్ధన్ గొల్ల ఎల్లమ్మవార్డుసభ్యులుగా నామినేషన్ దాఖలు చేశారు.ఈకార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శులు రవి గౌడ్,మోహనురాజు,రియాజు పోలీస్ సిబ్బంది గ్రామపంచాయతీకార్యాలయసిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



# కన్నెబోయిన గూడెం గ్రామం నుండి కాంగ్రెస్ ను వీడి బిఆర్ఎస్ లోకి భారీగా చేరికలు

ప్రజాగొంతుక న్యూస్/నర్మెట్ట:జనగామ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి సమక్షంలో నర్మెట్ట మండలం కన్నెబోయిన గూడెం గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ బిజెపి నుండి బీఆర్ఎస్ పార్టీ లో చేరారు.వారికి జనగామ ఎమ్మెల్యే డా.పల్లా రాజేశ్వర్ రెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మడికంటి రాజయ్య, కాంగ్రెస్ పార్టీ గౌడ సంఘము నాయకులు జంగోని కర్ణాకర్, గ్రామ బీజేపీ నుండి దారావత్ రాములు,గ్రామ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ దారావత్ జయరాం,కాంగ్రెస్ నాయకులు రాజబోయిన యాకయ్య,కాంగ్రెస్ పార్టీ ముదిరాజ్ యూత్ అధ్యక్షులు దిండిగాలా కర్ణాకర్,కాంగ్రెస్ గ్రామ శాఖ యూత్ ఉపాధ్యక్షులు గుడిపెల్లి సదేశ్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు బానోత్ సతీష్,బానోత్ శ్రీనివాస్,గుడిపెల్లి యాదగిరి,కాటబోయిన గోవర్ధన్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కంతి రాజలింగం,మాజీ ఎంపిటిసి బిక్షపతి,గ్రామ శాఖ అధ్యక్షులు ఉచ్చంతల లక్ష్మీనారాయణ,బైరగోని శ్రీనివాస్ బానోతు రమేష్,మహమ్మద్ యాకుబ్ పాషా,క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బహిష్కరణ..పేరూరు గ్రామంలో సంచలనం..




నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:03 నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల మండలంలోని పేరూరు గ్రామంలో అందరూ కలిసి ఎన్నికలను పూర్తిగా బహిష్కరించారు. కారణం ı రిజర్వేషన్‌లో జరిగిన అన్యాయం. సర్పంచ్ స్థానం గ్రామంలో ఉన్న ఒకె ఒక్క ఎస్టీ (మహిళ)కు రిజర్వ్ కావడంతో గ్రామస్థులు ఒకే మాటగా తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు.రెండో విడత నామినేషన్ ప్రక్రియలో ı పేరూరు గ్రామంలో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. సర్పంచ్ అభ్యర్థి లేదు%ౌ% వార్డు సభ్యుల అభ్యర్థులు లేరు. మొత్తం ఎనిమిది వార్డులకు కూడా నామినేషన్ లేకపోవడం రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.గ్రామంలో 8 వార్డుల్లో ı 4 వార్డులను ఎస్టీ, మరో 4 వార్డులను జనరల్‌కు రిజర్వ్ చేశారు. అయితే గ్రామంలో ఎస్టీ ఓటర్లు లేకపోయిన ı సర్పంచ్ సీటు సహా కీలక రిజర్వేషన్లు ఎస్టీ వర్గానికి కేటాయించడంతో గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ గ్రామానికి వచ్చిన రిజర్వేషన్ న్యాయం కానిదని, అభివృద్ధికి తలుపులు మూసేశారని గ్రామ ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ ఎన్నికల జోష్ కనిపిస్తున్నా ı పేరూరు గ్రామం మాత్రం నిశ్శబ్దంగా%ౌ% బహిష్కరణతో నిలదీస్తోంది. గ్రామం మొత్తంగా నామినేషన్లు వేయవద్దన్న నిర్ణయాన్ని పాటిస్తూ ı మూడో రోజు వరకూ ఒక్కరూ ముందుకు రాకపోవడం ఎన్నికల కమిషన్‌ను కూడా ఆలోచనలో పడేసింది.రిజర్వేషన్‌పై అభ్యంతరం వ్యక్తం చేసిన గ్రామస్తులు ı గత నెల 28వ తేదీన హైకోర్టును ఆశ్రయించారు. సర్పంచ్ సీటుతో పాటు నాలుగు వార్డుల రిజర్వేషన్‌పై పునాలోచన చేయాలని కోర్టులో డిమాండ్ చేశారు. కేసు నేడు విచారణకు వచ్చే అవకాశం ఉండటంతో కోర్టు తీర్పుపై గ్రామం మొత్తం ఆసక్తి గా ఎదురు చూస్తోంది.గ్రామ కార్యదర్శి జాన్ బాబు మాట్లాడుతూ ı సర్పంచ్ మరియు వార్డు సభ్యుల స్థానాలకు ఒక్క నామినేషన్ కూడా నమోదు కాలేదని%ౌ% విషయాన్ని ఉన్నతాధికారులకు నివేదించామని తెలిపారు.కోర్టు నిర్ణయం కీలకం. రిజర్వేషన్ సవరణ జరిగితేనే ఎన్నికలు జరగాలని కోరుతున్న గ్రామస్తుల డిమాండ్ స్పష్టం. లేకపోతే ı పేరూరు గ్రామంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశమే లేదని స్థానికులు చెబుతున్నారు.ఎన్నికల కమిషన్ నిర్ణయం, కోర్ట్ తీర్పు కోసం ఆ గ్రామం మొత్తం ఎదురు చూస్తుంది.

# ఎన్నికల ఏర్పాట్లకు స్కూల్ బస్సుల సహకారం. సత్తుపల్లి రవాణా శాఖ అధికారుల సమావేశం.





– మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జె.ఎన్. శ్రీనివాసరావు.సత్తుపల్లి, డిసెంబర్ 3, మన సాక్షి న్యూస్:రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా స్కూల్ బస్సులను అందుబాటులో ఉంచాలని రవాణా శాఖ అధికారులు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలను కోరారు. ఈనెల 17న జరిగే మూడవ విడత ఎన్నికల కోసం అవసరమైన రవాణా ఏర్పాట్లపై బుధవారం సత్తుపల్లి ప్రాంతీయ రవాణా కార్యాలయంలో సమావేశం జరిగింది. సత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (వాహనాల నోడల్ అధికారి) జె.ఎన్. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎం.వి.ఐ రాజశేఖర్, ఏ.ఎం.వి.ఐ రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. సత్తుపల్లి, పెనుబల్లి, వేంసూరు, కల్లూరు, తల్లాడ, ఏన్కూరు, సింగరేణి మండలాలకు చెందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు హాజరయ్యారు. ఈ మండలాల్లో కలిపి సుమారు 160 స్కూల్ బస్సులు ఉన్నట్లు అధికారులు వివరాలు సేకరించారు. పోలింగ్ సిబ్బంది, సామాగ్రి తరలింపునకు 16, 17 తేదీల్లో ఈ బస్సులను సిద్ధంగా ఉంచాలని శ్రీనివాసరావు కోరారు.తమదైన బాధ్యతగా భావిస్తూ ఎన్నికల నిర్వహణకు పూర్తిగా సహకరిస్తామని ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రైవేటు విద్యాసంస్థల సంఘ నిర్వాహకులు నాయుడు వెంకటేశ్వరరావు, పసుపులేటి నాగేశ్వరరావు, ఇస్మాయిల్, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాములకు 50 కేజీల బియ్యం వితరణ

–అందజేసిన జర్నలిస్టు రామాంజనేయులు జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3( ప్రజా గొంతుక):జోగులాంబ గద్వాల జిల్లాగద్వాల పట్ట ణంలోని పాత హౌసింగ్ బోర్డు కాలనీ లో కొలువైన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయం లో అయ్యప్ప మాల ధారణ లో ఉన్న స్వాములకు అన్నదానం నిర్వ హించే కార్యక్రమం కు నా వంతుగా సహాయంగా ( కె.రామాంజనేయులు జర్నలిస్టు) 50 కేజీల బియ్యం ప్యాకెట్టును నరేంద్ర స్వామి ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ అయ్యప్ప స్వామి ఆశీస్సులు మీకు మీ కుటుంబ సభ్యులందరి పై స్వామివారి కృపాక టాక్షాలు ఎల్లవేళలా ఉండాలని నరేంద్ర స్వామి తెలిపారు.



# డీసీసీ అధ్యక్షక నియామకపత్రం అందుకున్న ధన్వంతి

ప్రజాగొంతుక ప్రతినిధి/జనగామ:హైదరాబాద్ గాంధీ భవన్ లో జరిగిన పార్టీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీమతి మీనాక్షి నటరాజన్ చేతుల మీదుగా జనగామ జిల్లా నూతన డిసిసి అధ్యక్షురాలుగా శ్రీమతి ధన్వంతి లకావత్ నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా జనగామ జిల్లాలో స్థానిక ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుపొందాలని,ఓట్ చోరీ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని,జిల్లాలో పార్టీ బలోపేతం చేయుటకు చేపట్టాల్సిన కార్యక్రమాలు,ప్రభుత్వానికి కార్యకర్తలకు సమన్వయం చెయ్యకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై నూతన అధ్యక్షులకు కాంగ్రెస్ అధిష్టానం సూచనలు చేశారు.ఈ సందర్భంగా ధన్వంతి లకావత్ పార్టీ అధ్యక్షులకు,పార్టీ ఇంచార్జీ లకి కృతజ్ఞతలు తెలిపారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం04
డిసెంబర్2025



# 2028 లో బీసీల ప్రభుత్వం రావడం ఖాయం

బీసీల 42% రిజర్వేషన్లకు అగ్రకులాల కుట్రటిఆర్పీ రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 03 ) సూర్యాపేట: 2028 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రంలో బీసీల ప్రభుత్వం రావడం ఖాయమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గాంధీ నగర్ లో బుధవారం టిఆర్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు మామిడి అంజయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. 42% బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీలోని అగ్రకులాలే బీసీ లకు రిజర్వేషన్లు దక్కకుండా కుట్రలు పన్నారని ఆరోపించారు. ఏడు దశాబ్దాలుగా దేశంలో, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల ఓట్ల తో గద్దెనెక్కి మోసం చేశారని విమర్శించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో బీసీలు నామినేషన్ వేయకుండా అగ్రకులాలు కుట్ర పన్నడం పిరికిపందల చర్య అని మండిపడ్డారు. ఇందుకు ఉదాహరణ నల్లగొండ జిల్లా తిప్పర్తి మండలం ఎల్లారెడ్డి గూడెం, నాగార్జునసాగర్,ఇలాంటి పరిస్థితి అనేక ప్రాంతాల్లో ఉత్పన్నమవుతుందని బహుజనులు పదవులను అనుభవించవద్దని ప్రశ్నించారు. బహుజనులు చైతన్యవంతులు కాకపోతే తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆక్షేపించారు. పోరాడితే పోయేదేం లేదు బానిసంకెళ్ల తప్ప అనే నినాదంతో బహుజనుల అంత ఏకమై రాజ్యాధికారం దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన జాతి బిడ్డల మనమే ఓట్లు వేసేలా ప్రజల్ని సంఘటిత పరిచి ఆ దిశగా కృషి చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా పేదలకు భూమి పంపిణీ, విద్యా, వైద్యం, మైనార్టీలకు న్యాయం చేసేలా టిఆర్పీ పార్టీ మేనిఫెస్టో ఉంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో టిఆర్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి మీర్ అక్బర్, చాంద్ పాషా, నరసయ్య, ఆవుల అంజయ్య, ఇందిర, రజిత, సూపర్ సైదులు, కుంభం నాగరాజు, బొల్లె సైదులు,బొమ్మగాని సైదులు గౌడ్, లింగస్వామి గౌడ్, వల్లాల సైదులు, లింగాల సైదులు, బోడపట్ల మధు గౌడ్, జానకి రాములు, లింగరాజు, మల్లయ్య యాదవ్, కోల కర్ణాకర్, తదితరులు పాల్గొన్నారు.



# సిబిఆర్ఈఐ వర్కర్ రోజాకు బహుమతి

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని సిబిఆర్ ఈఐ నైబర్హుడ్ సెంటర్లో దివ్యాంగులపై పనిచేస్తున్న డి.రోజా వర్కర్ ఉత్తమ బహుమతి శిశువు సంక్షేమ శాఖ వికలాంగుల సంక్షేమ శాఖ డి.ఆర్డిఏ అధికారి సున%శీ%ద చేతుల మీదుగా అందుకున్నారు. ఇటువంటి బహుమతులు ఇంకా ఎన్నో రావాలని బంధు మిత్రువులు తల్లిదండ్రులు గ్రామ ప్రజలు అభినందించారు.



# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ వార్డు మెంబర్ భూక్యా రవి బీ ఆర్ ఎస్ పార్టీ లో చేరిక..

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 03 డిసెంబర్ 2025.చెన్నారావుపేట మండలం, అక్కల్ చెడ గ్రామ రామ్ సింగ్ తండా మాజీ వార్డు మెంబర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య రవి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి , మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్, మండల పార్టీ నాయకులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,ఇతర నాయకులు పాల్గొన్నారు.

# అధికార పార్టీకి ఓటేద్దాం, అభివృద్ధికి బాటేద్దాం.



వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్ ) , 03 డిసెంబర్ 2025.గౌరవ నర్సంపేట ఎమ్మెల్యే శ్రీ దొంతి మాధవరెడ్డి గారి ఆశీస్సులతో , 04 డిసెంబర్ 2025 రోజున , మధ్యాహ్నం12 గంటలకు పాపయ్య పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచు అభ్యర్థి మజ్జిగ రాంబాబు నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుంది.కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 10 వార్డులు మెంబర్లు నామినేషన్ దాఖలు చేయడం జరుగుతుంది. వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మరియు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి వెంకటరెడ్డి ఆదేశాల మేరకు పాపయ్యపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉప్పరి కొమురయ్య ఆధ్వర్యంలో , స్థానిక నాయకులతో , కార్యకర్తలతో మహిళలతో , పెద్ద ఎత్తున కలిసి పాపయ్యపేట కాంగ్రెస్ పార్టీ సర్పంచు అభ్యర్థిగా నామినేషన్ వేయటం జరుగుతుంది. పాపయ్యపేట ప్రజలంతా ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని మజ్జిగ రాంబాబును గెలిపించగలరు.

ఇట్లు
పాపయ్య పేట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు
ఉప్పరి కొమురయ్య.

# గొల్లపల్లి మండలంలో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద



జగిత్యాల జిల్లా డిసెంబర్ 3 ప్రజా గొంతుక న్యూస్ జగిత్యాల జిల్లాలో గ్రామ పంచాయతీ మూడవ విడత ఎన్నికలకు సందర్భంగా డిసెంబర్ 3 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభం కాగా బుధవారం గొల్లపెల్లి మండల కేంద్రం, చిల్వకోడూర్, తిరుమలాపూర్ గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూనామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. నామినేషన్ కేంద్రాలలో అవసరమైన మేర సదుపాయాలు ఉన్నాయా అని పరిశీలించారు. మూడవ విడత నామినేషన్లు డిసెంబర్ 3 నుంచి డిసెంబర్ 5 వరకు మూడు రోజులపాటు స్వీకరిస్తారని తెలిపారు. చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగు విధంగా ఏర్పాట్లు మరియు అధికారులందరు సమన్వయం చేసుకోవాలని సూచించారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్లు తిరస్కరణకు గురవుతాయని, అందుకని అభ్యర్థులు ముందుగా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి నామినేషన్ కేంద్రాల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలుంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. ఉదయం 10.30 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. ఈ సందర్శనలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ హరిణి, గొల్లపెల్లి, ఎమ్మార్వో మాజీద్, మరియు ఎంపీడీవో రవీందర్, ఆర్ ఐ సంబంధిత అధికారులు పంచాయతీ సెక్రటరీలు అంగన్వాడి టీచర్లు ఆశాలు రిటర్నింగ్ ఆఫీసర్ అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ కంప్యూటర్ ఆఫీసర్ పోలీస్ సిబ్బంది మరియు గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ అభ్యర్థులను గెలిపించండి

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: గ్రామపంచాయతీ ఎన్నికల్లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ముసలి సతీష్ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం దుమ్ముగూడెం మండలంలో పర్యటించిన ఆయన దుమ్ముగూడెం మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా మడకం సమ్మక్కను గెలిపించాలని గౌరారం గ్రామ ప్రజలను కోరారు. అదేవిధంగా మూడో వార్డు మెంబర్ గా సోడి సీత ను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ముసలి సతీష్ మాట్లాడుతూ ప్రభుత్వాలు పాలకులు మారిన గౌరారం పంచాయతీ అభివృద్ధి జరగలేదని జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో విద్యావంతులైన న్యూ డెమోక్రసీ అభ్యర్థులను గెలిపించి గౌరారం గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గౌరారం పంచాయతీ న్యూ డెమోక్రసీ పార్టీ అభ్యర్థి మడకం సమ్మక్క, మూడో వార్డు మెంబర్ సోడి సీత, న్యూ డెమోక్రసీ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కొండగట్టు దేవాలయంలో మంత్రికి ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక / మల్యాల డిసెంబర్ 03 మల్యాల మండలం కొండగట్టు ఆంజనేయస్వామి దేవాలయాన్ని మంత్రి వడ్లూరి లక్ష్మణ్ కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ దర్శనానంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల చేసిన కొన్ని వ్యాఖ్యలు రాష్ట్ర ప్రజల మనోభావాలకు దెబ్బతినేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేసిన నేతల అభిప్రాయాలపై స్పందించారు. వివాదాస్పద వ్యాఖ్యలు బాధాకరమైందని పేర్కొంటూ, బాధితుల భావోద్వేగాలను గౌరవిస్తూ భవిష్యత్తులో క్షమాపణ చెప్పాలని డిమాండ్ వ్యక్తమైంది. అదే సమయంలో రాష్ట్రాభివృద్ధి, ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ప్రసంగంలో స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు



# సిఎం రేవంత్ రెడ్డి బహిరంగక్షమాపణచెప్పాలి

ప్రజా గొంతుక న్యూస్,, (డిసెంబర్ 03)సూర్యాపేట:హిందువులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫణింద్ర నాయుడు, రాష్ట్ర బిజెపి నాయకులు మన్మథ రెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనానికి ప్రయత్నించిన బిజెపి నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.హిందూ దేవుళ్ల పై ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ వ్యాఖ్యలపై తెలంగాణలో కూడా హిందువులంతా ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. కాంగ్రెస్ ముమ్మాటికీ మజ్లిస్ పార్టీకి కొమ్ము కాసే పార్టీ అని మండిపడ్డారు. ముస్లిం అంటేనే కాంగ్రెస్, కాంగ్రెస్ అంటేనే ముస్లిం పార్టీ అని రేవంత్ రెడ్డి చెప్పడమే ఇందుకు నిదర్శనమన్నారు.ప్రతి ఎన్నికలోనూ హిందువుల ఓట్లు అభ్యర్థించే ఆయన, హిందూ దేవుళ్ళపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడ ఏమిటని ప్రశ్నించారు. వెంటనే రేవంత్ రెడ్డి, హిందువులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రుక్మారావు, పాండురంగ చారి, సూర్యాపేట జిల్లా ఆఫీస్ సెక్రటరీ రవివర్మ రెడ్డి, వెంకన్న, జెల్లి గణేష్, గుడిసె వెంకన్న, పృధ్వి గౌడ్, లింగయ్య, కృష్ణయ్య, పరశురాం తదితరులు పాల్గొన్నారు.



# అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం..

ముఖ్య అతిథిగా పాల్గొన్నకలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి ఐఏఎస్ నల్గొండ జిల్లా ప్రతినిధి/షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:03 అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది మేకల అభినవ్ స్టేడియం నల్గొండ నందు నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీమతి ఇలా త్రిపాఠి ఐఏఎస్ పాల్గొని ప్రసంగించడం జరిగింది. దివ్యాంగుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయడం జరుగుతుందని వారికోసం సిఎస్ఆర్ కింద 105 బ్యాటరీ వెహికల్స్ పంపిణీ చేయడం జరుగుతుందని దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేయడం జరుగుతుందని వారికోసం సమన్వయ సమావేశాన్ని త్వరలో ఏర్పాటు చేస్తామని అదేవిధంగా దివ్యాంగుల కోసం ప్రత్యేక ప్రజావాణిని త్వరలోనే కొనసాగించడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేశారు ఏవైనా ప్రభుత్వంతో చర్చించవలసినటువంటి అంశాల పట్ల త్వరితగతిన పంపించడం ప్రతిపాదనను పంపించడం మరియు వాటి సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేయడం జరుగుతుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని కె.వి కృష్ణవేణి డి ఆర్ డి ఏ, పి డి శేఖర్ రెడ్డి, జిల్లా వైద్యాధికారి శ్రీనివాసులు మెప్మా పీడీ శ్రీనివాసన్ డి వై ఎస్ వో అక్బర్ అలీ దివ్యాంగ సంఘాల నాయకులు ఆఫీస్ సిబ్బంది బాలయ్య వెంకట్ రెడ్డి శ్రీహరి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





## సిబిఆర్ఈఐ వర్కర్ డి.రోజాకు బెస్ట్ ఎంప్లాయ్ బహుమతి.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి డిసెంబర్ 3 (ప్రజా గొంతుక): జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలోని సిబిఆర్ ఈఐ నైబర్హుడ్ సెంటర్లో దివ్యాంగులపై పనిచేస్తున్న డి.రోజా వర్కర్కి బెస్ట్ ఎంప్లాయ్ బహుమతిగా శిశువు సంక్షేమ, శాఖ వికలాంగుల సంక్షేమ శాఖ,డిఆర్డిఏ అధికారి సున%శీ%ద మేడం చేతుల మీదుగా అందుకున్నారు. ఇటువంటి బహుమ తులు ఇంకా ఎన్నో రావాలని బంధు మిత్రువులు,తల్లిదండ్రులు,గ్రామ ప్రజలు, అభినందించారు.



## ఇకనుండి మధ్యాహ్నం ఒంటిగంటకు తెరుచుకోనున్న వైన్ షాపులు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:03 నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గంలో మద్యం దుకాణాలకు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కొత్త రూల్స్గతంలో టెండర్ల సమయంలో చెప్పినట్టుగానే, మద్యం దుకాణాల సమయాల్లో, నడిపే విధానాల్లో కీలక మార్పులు చేసిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గంలో మధ్యాహ్నం 1 గంటల తరువాతే తెరుచుకోనున్న వైన్స్ షాపులు, సాయంత్రం 6 గంటల తరువాతే పర్మిట్ రూంలోకి ప్రజలను అనుమతించనున్న వైన్స్ షాపుల యజమానులురాష్ట్రంలో నిబంధనలు ఎలా ఉన్నా, తన నియోజకవర్గంలో తాను పెట్టిన నిబంధనల ప్రకారమే నడుచుకోవాలని హుకుం జారీ చేసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి






## ఘనంగా అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ వేడుకలు.

(ప్రజాగొంతుక.రిపోర్టర్.బాలకృష్ణ)డిసెంబర్03::మద్దూరు(దూల్మిట్ట) డిసెంబర్ మూడు వికలాంగుల దినోత్సవం సందర్భంగా సిద్దిపేట జిల్లా, మద్దూరు మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలోని భవిత సెంటర్ నందు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో బుధవారం అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్ ఓ నరసింహులు మరియు ఎంఈఓ వరదరాజులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, ఎన్నో అవరోధాలను అతి కష్టాలను ఎదుర్కొంటూ వారు వారి జీవితాన్ని జయిస్తూ మనందరికీ స్ఫూర్తినిస్తున్న వికలాంగులకు మనం చేయూతనిస్తూ వారిని అభిమానించాలని కోరారు. వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం విద్యాభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని అన్నారు. అనంతరం విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించి గాగిల్లాపూర్ గ్రామం పాఠశాలలో చదువుతున్నటువంటి కుక్కల రవి (లోకో మోటర్ డిసబిల్టి) కి ట్రై సైకిల్ ను బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సర్వర్ మరియు ప్రాథమిక పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మజార్ అలీ, స్పెషల్ ఎడ్యుకేట్ రాజశేఖర్ ఐఇఆర్పిఎస్ పి లక్ష్మణ్, ఆర్ మనిషా సిఆర్పి శోభారాణి మరియు శ్రీదేవి లక్ష్మి సంబంధిత వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## కన్నుల పండుగగా శ్రీ తిమ్మప్పస్వామితెప్పోత్సవం

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రం శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్స వాలలో బుధవారం సాయంత్రం స్వామివారి తెప్పోత్సవం కోనేరులో అంగరంగ వైభవంగా జరిగింది. వందలాదిమంది భక్తులు రాగా కోనేరులో హంస వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని తెప్పోత్సవాన్ని ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు సత్య చంద్రారెడ్డి అర్చకులు వాల్మీకి పూజారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం శేష వాహనంపై స్వామివారి ఊరేగింపు నిర్వహించారు.



## మార్మోగిన అయ్యప్ప నామస్మరణ

ప్రజాగొంతుక,చౌడాపూర్:మండల పరిధి,మరికల్ గ్రామంలోని రామాలయ ఆలయ ఆవరణలో బుధవారం రోజున అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమం గురు స్వాములు చెన్నయ్య,రవి,పాండురంగయ్య,పురుషోత్తం,పెంటయ్య గురు స్వాముల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో అయ్యప్ప స్వామి పల్లకి సేవను గ్రామం లో అయ్యప్ప స్వాములు,భక్తుల ఆధ్వర్యంలో ఊరేగింపును నిర్వహించడం జరిగింది.అనంతరం అయ్యప్ప స్వామి మహా పడి పూజ ను నిర్వహించి,అన్న ప్రసాదాల కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు, చిన్నారులు పాల్గొన్నారు.




## ప్రభుత్వ అధికారి, ఉద్యోగి లంచం అడిగితే వెంటనే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తెలియజేయాలి

నల్గొండ జిల్లా ప్రతినిధి/షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: డిసెంబర్:03లంచం అడగడం, తీసుకోవడం నేరమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఈ నెల 3 నుండి 9 వరకు నిర్వహించనున్న తెలంగాణ ఏసీబీ వారోత్సవాలలో భాగంగా మంగళవారం ఆమె తన చాంబర్లో లంచం నేరమని తెలిపేలా రూపొందించిన గోడ పత్రికను ఆవిష్కరించారు.పరిపాలనలో పారదర్శకత అవసరమని, ఎవరైనా ప్రభుత్వ అధికారి, ఉద్యోగి లంచం అడిగితే వెంటనే 1064 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తెలియజేయాలని ఆమె తెలిపారు. కాల్ చేసిన వారి పేరును గోప్యంగా ఉంచడం జరుగుతుందని, అవినీతిని అరికట్టడంలో ప్రతి ఒక్కరు సహకరించాల్సిన అవసరం ఉందని అన్నారు. అవినీతిని అరికట్టడంలో భాగంగా సోషల్ మీడియా ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని, వాట్సాప్ నంబర్ 9440 446106, ఫేస్బుక్ ఏ సి బి తెలంగాణ, ఎక్స్ (పాత ట్విట్టర్) ఏ %వశ్రీఖఅస్త్రుఉఖ% ఏ సి బి ద్వారా అలాగే పోస్టర్ లో ముద్రించిన క్యూఆర్ కోడ్ ద్వారా కూడా ఫిర్యాదు చేయవచ్చని అన్నారు.



## మూడో విడత ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 3:మెదక్ జిల్లా. శివంపేట మండలంలో భారీగా నామినేషన్లు వేశారు. బుధవారం ప్రారంభం కావడంతో సందడిగా నామినేషన్ కేంద్రాలు వద్ద రద్దీ ఏర్పడింది. మండలంలోని 37 గ్రామపంచాయతీలు 312 వార్డు సభ్యులు స్థానాలకు పోటీ జరగనున్న నేపథ్యంలో 10 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాట్లు చేశారు. ఈనేపథ్యంలో ఎస్సై ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ మాట్లాడుతూ అన్ని నామినేషన్ ప్రక్రియలు పాదర్శకంగా శాంతియుతంగా జరుగుతున్నాయని ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా పూర్తి ఏర్పాట్లు చేయబడ్డాయని అన్నారు.

## 30 సర్పంచ్ 24 వార్డు సభ్యులుకు నామినేషన్లు వేసిన అభ్యర్థులు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట(డిసెంబర్03) :హనుమకొండ జిల్లా శాయంపేట మండలం కేంద్రంలో మూడో విడత నామినేషన్లు బుధవారం ప్రారంభమైంది మొదటిరోజు 30 సర్పంచ్ పదవులకు నామినేషన్లు, 24 వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలు అయినట్లు ఎంపీడీవో ఫణి చంద్ర తెలిపారు




## డివిజన్ మౌలిక వసతుల మెరుగుదలకు చర్యలు తీసుకోవాలని కమిషనర్‌ను కోరిన కార్పొరేటర్

శేరిలింగంపల్లి ప్రతినిధి, డిసెంబర్ 03 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి. కర్ణన్ ని బుధవారం ప్రధాన కార్యాలయంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మర్యాదపూర్వకంగా కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ... మియాపూర్ డివిజన్ పరిధిలో చేపట్టిన నాలల విస్తరణ పనులు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులను ఆదేశించాలని జిహెచ్ఎంసి కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే రోడ్ల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయాలనీ, మట్టి రోడ్లు ఉన్న ప్రాంతాలలో సీసీ రోడ్ల నిర్మాణం, చెరువుల సుందరీకరణ, పార్కుల అభివృద్ధి, కాలనీలలో విధి దీపాల సమర్థవంతమైన ఏర్పాటు కోసం తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా మౌలిక వనతులు అందించడంలో ఎక్కడా రాజీ పడకూడదని, అధికారులతో చర్చించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ తెలిపారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పరందించారని కార్పొరేటర్ తెలిపారు.

## బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.2.50 లక్షల ఆర్థిక సహాయం



శేరిలింగంపల్లి ప్రతినిధి డిసెంబర్ 03 (ప్రజాగొంతుక) : మియాపూర్ డివిజన్ పరిధిలోని నాగార్జున ఎన్క్లేవ్ కాలనీకి చెందిన భాగ్యమ్మ దమని, అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న నేపథ్యంలో, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2,50,000/- (రెండు లక్షల యాభై వేల రూపాయలు) ఆర్థిక సహాయం మంజూరు అయ్యాయి. ఈ మేరకు మంజూరైన సిఎంఆర్ఎఫ్, ఎల్ఓసి పత్రాన్ని బాధిత కుటుంబానికి బుధవారం ఎమ్మెల్యే గాంధీ అందజేశారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజా
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
గురువారం04
డిసెంబర్2025



# ఆశీర్వదించి మరో అవకాశం ఇవ్వండి..

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం చిన్న రామచర్ల గ్రామ ప్రజలు ఆశీర్వదించి మరో అవకాశం ఇవ్వాలని చిన్న రామచర్ల బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎండి ఆజాం అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని, గ్రామంలో మరింత అభివృద్ధి మిగిలిపోయిందని, ఈసారి సర్పంచ్గా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని హామీ ఇచ్చారు. ప్రజా శ్రేయస్ కోసమే ఐదు సంవత్సరాలు కష్టపడ్డామని, ప్రజల కోసమే ఈ రాజకీయ జీవితం అని అన్నారు. ప్రజలకు ఆపదలో అండగా నిలిచిన రోజులు ఉన్నాయని, ఎప్పటికీ స్థానికంగా ఉండి ప్రజల మధ్యలో ఒక్కడిగా నిలిచిన మాకు మరో అవకాశం కల్పించాలని కోరారు.



# ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా..

## బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నీల కవిత మురళి

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజలు ఆశీర్వదిస్తే కొడవటూర్ గ్రామంలో అభివృద్ధి చేస్తానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి నీల కవిత మురళి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి మండల నాయకులకు, కార్యకర్తలకు, ప్రజలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ కొడువటూరు గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నామని, ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి ముందుండి నడిపిస్తానని ,నిధుల కోసం ప్రభుత్వంతో పోరాటం చేస్తానని గ్రామ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్తానని అన్నారు. ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందు నేనుంటానని, వారి సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామ అభివృద్ధి జరగాలంటే మీ ఓటు ప్రధానమని, మీ ప్రధానమైన ఓటు వేసి అభివృద్ధికి నాంది పలకాలని వేడుకున్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా...



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ప్రజలు ఒక్క అవకాశం ఇచ్చి సర్పంచిగా గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని శివరాత్రి పూజిత తిరుపతి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించిన జనగామ డిసిసి అధ్యక్షులు లకావత్ ధన్వంతి, జనగామ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి రాష్ట్ర యువనాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ లక్ష్మాపూర్ గ్రామానికి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున ప్రజలు ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించాలని వేడుకున్నారు. గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి ముందుండి పరిష్కరిస్తానని గ్రామంలో ఎవరికి ఆపద ఉన్న అండగా నిలిచి ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# పోచన్నపేట బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎండి పిరోజ్...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం



బచ్చన్నపేట మండలం, పోచన్నపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కార్యకర్తలు, నాయకులు, ఎండి ఫిరోజ్ కు మద్దతు తెలుపుతూ నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎండి ఫిరోజ్ ను బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రకటించారు. ఈ శుభ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ అవకాశం కల్పించిన గ్రామ కార్యకర్తలకు, ప్రజలకు, నాయకులకు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ,సర్పంచ్ ఎన్నికలలో గెలుపు లక్ష్యంగా ముందుకు వెళుతూ అందరిని కలుపుకొని బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగిరే విధంగా కృషి చేస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యమని గ్రామంలో ఉన్న సమస్యలు పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వ నిధులు తీసుకురావడానికి పోరాటం చేస్తానని, ఇంటింటికి వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి మార్గం చూస్తానని హామీ ఇచ్చారు. మీ ఓటు వేసి గెలిపించి అభివృద్ధికి నాంది పలకాలని ప్రజలకు వేడుకున్నారు.



# అభివృద్ధి చేస్తా ఒక్క అవకాశం ఇవ్వండి

## బోనకొల్లురు సర్పంచ్ అభ్యర్థి తేలు బుచ్చమ్మ కిష్టయ్య

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంలోని, బోన కొల్లూరు గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా తేలు బుచ్చమ్మ కిష్టయ్యపోటీ చేస్తున్న సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, అభివృద్ధి, గ్రామ ప్రగతి లక్ష్యంగా ముందుకు సాగేందుకు సిద్ధమయ్యానని తెలిపారు.గ్రామంలో పలు సమస్యలపై తమకున్న అవగాహనతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. పరిశుభ్రత%-%పచ్చదనం, తాగునీటి సమస్యల పరిష్కారం, వృద్ధులకు,మహిళలకు, నిరుపేద కుటుంబాలకు, ప్రభుత్వ పథకాల సద్వినియోగం వంటి అంశాలు తన ప్రాధాన్య కర్తవ్యాలుగా పేర్కొన్నారు. గత 30 సంవత్సరాలుగా రాజకీయంలో ప్రజలతో కలిసి మెలిసి ఉండి, వారి ఆపదలో ఆదుకున్న రోజులు ఉన్నాయని తెలియజేశారు. రాజకీయ అనుభవంతో గ్రామ అభివృద్ధికి పాటు పడతానని తెలియజేశారు. ఆత్మీయతతో గ్రామ ప్రజలు నమ్మకం ఉంచితే మరింత సేవ చేసే అవకాశం దక్కుతుందని నమ్మకం వ్యక్తం చేశారు. గ్రామంలోని స్థానికులు వారి అభ్యర్థిత్వాన్ని స్వాగతించడంతో ఎన్నికల వేడి మరింత పెరిగింది.



# వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ

ప్రజా గొంతుక మూసాపేట్ అయ్యప్ప స్వామి ఆలయంలో భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించిన హరిహరపుత్ర శ్రీ అయ్యప్ప స్వామి 18కళాశాల మహా పడిపూజ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావుఆలయ నిర్వాహకుల ఆహ్వానం మేరకు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ పురోహితులు, అయ్యప్ప మాలధారులు వడ్డేపల్లి రాజేశ్వరరావు గారికి ప్రత్యేక పూర్వక ఆశీర్వచనాలు అందించారు. పవిత్రమైన ఈ పడిపూజలో స్వామి భజనలు, పుష్పాభిషేకాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. భారీ సంఖ్యలో భక్తులు దర్శనం కోసం హాజరై స్వామి ఆశీస్సులను పొందారు.కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు, మాలధారులతో రాజేశ్వరరావు గారు సత్సంగం నిర్వహించి వారి సేవాభావాన్ని అభినందించారు. సమాజంలో ఆధ్యాత్మికత, నీతి%-%నిజాయితీ, సేవా దృక్పథం మరింతగా పెరగాలని స్వామి అయ్యప్ప దీవెనలు కోరుకున్నారు.ఈ మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించిన ఆలయ కమిటీ సభ్యులు, భక్తసమాజం మరియు సేవకులకు రాజేశ్వరరావు గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# సర్పంచిగా గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా..



**కుల్కచర్ల,ప్రజా గొంతుక న్యూస్: వికారాబాద్** జిల్లా కుల్కచర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి జోగు వెంకటయ్య గౌడ్ బుధవారం నామినేషన్ వేస్తూ ఈ విదంగా మాట్లాడారు.ప్రజలు ఆదరించి గెలిపిస్తే ఎల్లప్పుడూ అండగా ఉండి మీకు సేవ చేస్తానని అన్నారు.నాకు గ్రామంలోని ప్రజల జీవనస్థితి గతులపై అవగాహన ఉందని ఒక అవకాశం ఇస్తే గత 30 ఏళ్లలో జరిగిన అభివృద్ధికి నోచుకోలేని పాలనకు విముక్తి పలికి,గ్రామ అభివృద్ధికి పాటుపడి,గ్రామ రూపురేఖలు మారుస్తానని అన్నారు నేను మీకు అందరికీ సుపరిచితుడనని నన్ను ఆశీర్వదించి ఓటెయ్యండి మీ అందరి చల్లని దీవెనలే నాకు శ్రీరామరక్ష అని అన్నారు.సర్పంచ్ జనరల్ సీట్ కావడంతో తాను పోటీలో ఉన్నానని గ్రామ ప్రజలు పెద్ద మనసుతో ఆలోచించి ఓటు వేసి గెలిపిస్తే ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో 24 గంటలు గ్రామస్తులకు సేవ చేస్తానని హామీ ఇచ్చారు.ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని వాటిని దశలవారీగా పూర్తి చేసి కుల్కచర్ల గ్రామాన్ని జిల్లాలో ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడానికి కంకణం కట్టుకున్నట్లు తెలిపారు.రాజకీయాలకు అతీతంగా తను పని చేస్తానని ప్రజలు ఓటు వేసి గెలిపిస్తే వాటిని సత్వరమే పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. నాలో ఎలాంటి స్వార్థ ప్రయోజనాలు లేవని ఈ విషయం మీకు అందరికీ తెలుసని ప్రజల ఆశీర్వాదంతో తాను గెలిస్తే అన్ని వర్గాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి సేవ చేసే భాగ్యం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి, మార్కెట్ చైర్మన్ ఆంజనేయులు,బ్లాక్ అధ్యక్షులు భరత్ కుమార్, గ్రామ అధ్యక్షులు కడుమూరి రాంరెడ్డి,పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# స్థానికంగా ఉంటా ఆపదలో అండగా ఉంటా..

## మీ మూసిని రాజు సర్పంచ్ అభ్యర్థి



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం గ్రామంలో గతంలో సర్పంచిగా ఉన్నప్పుడు గ్రామ అభివృద్ధికి ఎంతో కృషి చేశానని ఆ అభివృద్ధిని చూసే మీరు ఓటుని వేయాలని కట్కూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి మూషిని రాజు గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో అనేక సమస్యలు ఉన్నప్పుడు సర్పంచిగా గెలిచి ప్రజలకు సమస్య అనేది లేకుండా చేశానని ఆపదలో అండగా నిలవడం జరిగిందని, గ్రామంలో గతంలో సీసీ రోడ్డు నిర్మాణాలు, నీటి కొరత కష్టాలనుండి ప్రభుత్వ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని అన్నారు. స్థానిక నుండి ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ఎంతో కృషి చేయడం జరిగిందని, రోజు మీ ముందు ఉండే మీతో కలిసి ఉండే నాకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను వేడుకున్నారు. అభివృద్ధిని చూసి మరోసారి అవకాశం కల్పించాలని ఈ అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేసే కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ప్రజలు ఓటు వేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని కోరారు.